4 పేజీలు 7 నయా పైసలు ANDHRA JANATHA

HYDERABAD REGD. NO. H. 634

200173

DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS, GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD. NEWSPAPER RECORDS FILE COPY

పరిశుభ్రమైన, విచిత్రమైన [illegible]
సౌకర్యవంతమైన [illegible]
సుఖ నివాస్
భోజన, వసతి సౌకర్యములు, రెస్టారెంట్
రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.
ఫోన్ నం: 74047
(Siraj)

ఆంధ్రజనత

హైద్రాబాద్, మంగళవారం 8-12-1959
సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం
సంపుటి 5 సంచిక 164

ఉచితం! ఉచితం!! ఉచితం!!!
250 సాంటొమిన్ ప్యాకెట్లను (తుట్ట పురుగులను నిర్మూలించే పౌడరు) గలిగిన ఒక డబ్బాను కొనే ప్రతి వారికి 10 క్యాలెండర్లు ఉచితంగా ఇవ్వబడును. క్యాలెండర్ సైజు 18"×28". క్యాలెండర్ మీది బొమ్మ దత్తాత్రేయ భగవానునిది. ఈ స్కీము 1959 నవంబర్, డిసెంబర్ నెలలలో మాత్రమే అమలు ఉంటుంది.
వెస్టరన్ ఇండియా కెమికల్ కంపెనీ,
బొంబాయి-2

కరాచీ నగరానికి అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ఆగమనం

విమానాశ్రయంలో అయూబ్ ఖాన్ ప్రభృతుల ఘన స్వాగతం

ఉభయ దేశాల నాయకుల చర్చలవల్ల ఇండియా-పాకిస్తాన్ సంబంధాలలో మార్పులు సంభవమని అధికార వర్గాల జోస్యం

కరాచీ, డిసెంబర్ 7

అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ తన స్వంత విమానంలో నేటి మధ్యాహ్నం సరిగా మూడున్నర గంటలకు కరాచీ (మారిపూర్) విమానాశ్రయంలో దిగారు.

ఆయన విమానం ఆగగానే పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి విమానంలోకివెళ్ళి అధ్యక్షుడు విమానం నుంచి దిగుతున్నప్పుడుఆయనను అనుసరించారు అధ్యక్షుడు అయూబ్ ఖాన్ కరచాలనంచేసి ఆయనకు స్వాగతమిచ్చారు. పరస్పర పరిచయ కార్యక్రమం పూర్తయిన తరువాత ఆయన ప్రత్యేక వేదిక వద్దకు వెళ్ళి పాకిస్తాన్ సైనిక దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. విదేశ రాయబారులు పరిచయం చెయ్యబడిన తరువాత ఆయన అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో టాపులేని కారులో అధ్యక్షభవనానికి బయలుదేరారు. దారిలో ఇరుప్రక్కల సుమారు 5 లక్షల మంది ప్రజలుచేరి హర్షధ్వానాలు చేశారు.

విమానాశ్రయంలోనికి మంత్రివర్గ సభ్యులు, పాకిస్తాన్ ప్రభుత్వ ఉన్నతోద్యోగులు, రాయబారులు, ఆహ్వానించబడిన కొద్దిమంది పౌరులు మాత్రమే అనుమతించబడినారు. ఉన్నవారిలో పత్రికా విలేఖరుల సంఖ్య మాత్రం అధికంగా ఉన్నది. వీరు సుమారు 300 మంది ఉన్నారు. అధ్యక్షుని రాకకు ఒక గంట ముందు ప్రత్యేక విమానంలో 100 మంది వైట్‌హౌస్ విలేఖరులు కరాచీ చేరారు. వీరందరికి అవసరమైన ఏర్పాట్లను పాకిస్తాన్ ప్రభుత్వం, అమెరికా సైనిక సిగ్నల్సు దళం కలిసి చేశాయి. విలేఖరులనుంచి వార్తలను ప్రసార కార్యాలయాలకు అందజెయ్యడానికి మోటారు సైకిళ్ళు ఉన్న ప్రత్యేక నిబ్బందిని ప్రభుత్వం నియమించింది.

అధ్యక్షుని విమానంలో విదేశాంగ కార్యదర్శి డుల్లెస్, ఐసెన్‌హోవర్ కుమారుడు జాన్ ఐసెన్‌హోవర్, ఆయన సతీమణి, అధ్యక్షుని కార్యదర్శి ఇ. స్టెఫెన్సు, పత్రికా కార్యదర్శి హాగర్టీ, ఆంతరంగిక వైద్యుడు మేజర్ జనరల్ హోవార్డు స్నైడర్, మరో 39 మంది ఇతరులు ఉన్నారు.

అమెరికా రాయబారి కార్యాలయం వరకు అధ్యక్షులిద్దరూ కారులో వచ్చి అచ్చటనుంచి ప్రత్యేకంగా అమర్చబడిన బండిలోనికి మారి అయూబ్ ఖాన్ బసకు వెళ్ళారు. వీరు ప్రయాణం చేసిన మార్గం పొడువునా ప్రతి గజం గజానికీ ఇరువైపులా సాయుధ సైనికులు కాపలా ఉన్నారు. ఈ మార్గం గుండా రాకపోకలన్నీ సుమారు రెండు గంటల పాటు నిలిచిపోయాయి.

విమానాశ్రయంలో అయూబ్ ఖాన్ స్వాగతోపన్యాసానికి సమాధానమిస్తూ పాకిస్తాన్‌తో కలసి తాము కృషి చెయ్యాలని తాము వాంఛిస్తున్నట్లు ఐసెన్‌హోవర్ అన్నారు. అయితే సైనికపరమైన స్థితిలో ఉంటే ఈకృషి సాగించగలమని ఆయన అన్నారు. పాకిస్తాన్‌ను సందర్శించి ఆదేశాన్నిగురించి అధికంగా తెలుసుకొనాలని తనకు చిరకాలం నుంచి ఉన్నదని అన్నారు. ప్రపంచ శాంతికి కృషి చేసే బలీయమైన రాజ్యంగా పాకిస్తాన్ రూపొందుతుందని ఆయన అన్నారు.

అయూబ్ ఖాన్ ఐసెన్‌హోవర్‌కు స్వాగతం చెపుతూ ప్రపంచశాంతి, స్వతంత్ర సుహృద్భావాలకు కృషి చేసే వ్యక్తిగా ఆయనను వర్ణించారు.

ఐసెన్‌హోవర్-అయూబ్‌ఖాన్ సమాలోచనల ఫలితం ఇండియా, పాకిస్తాన్ సంబంధాల దృష్ట్యాఅధిక ప్రాధాన్యతను కలిగి ఉంటుందని ఇచ్చటి అధికార వర్గాలవారుభావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇండియాతో పాకిస్తాన్ సంబంధాలలో ప్రధానమైన మార్పులకు ఈ చర్చలు నాందీప్రస్తావన కాగలవని ఒక ఉన్నతాధికారి అన్నారు.

ఈ అధికారి తన పేరును బయట పెట్టడానికి అంగీకరించలేదు. కాని కరాచీ చర్చల ప్రభావం ఇండియా, పాకిస్తాన్ ఉపఖండ వ్యవహారాలపై స్పష్టంగా గోచరిస్తుందని అన్నారు. కరాచీ, ఢిల్లీలలోని చర్చలు తన పర్యటనలో అత్యంత ప్రధాన విషయాలుగా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ భావిస్తున్నట్లు వీరు వెల్లడించారు.

ఐసెన్‌హోవర్‌కు స్వాగతమివ్వటానికి ఢిల్లీలో సన్నాహాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ఈ నెల 9వ తేదీన ఇక్కడకు వచ్చే సందర్భంలో ఆయనకు ఘన స్వాగత మివ్వటానికి పెద్ద సన్నాహాలు జరుగుతున్నాయి.

విమానాశ్రయం నుంచి టాపులేని కాడిలాక్ కారులో అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూతో కలసి కొన్నాట్ ప్లేస్, రణపథ్, జనపథ్ మార్గంలో రాష్ట్రపతి నిలయానికి వెడతారు.

ఐసెన్‌హోవర్‌కోసం ఏర్పాటుచేసిన కాడిలాక్ కారు వెంట బారులుతీరి అనేక కార్లు ఉంటాయి. ఫొటోగ్రాఫర్లు, సినిమా కెమేరామెన్ల కోసం ట్రక్కులు ఏర్పాటుచేసారు. వందలాది విలేఖరుల కోసం బస్సులు ఏర్పాటు చేసారు. అధ్యక్షుని కారు వెంట ఇతర కార్లుఎలా వెళ్ళాలనే విషయంపై నిన్న రిహార్సల్ జరిగినది. అధ్యక్షుని కారుకు ముందు సైనిక దళాలకు చెందిన ఎస్కార్ట్ ఉంటుంది.

గత శనివారం ఉదయం కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ నీలం సంజీవరెడ్డి గారికి ప్రదేశ్ కాంగ్రెస్ పక్షాన సికింద్రాబాద్ స్టేషన్‌లో అఖండ సన్మానం జరిగినది. చిత్రంలో పుష్పమాలాలంకృతులైన శ్రీ సంజీవరెడ్డిగారితో పాటు పి. సి. సి. అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు, సికింద్రాబాద్ మేయర్ శ్రీ శిర్నం సత్యనారాయణ గుప్త, హైద్రాబాద్ మేయర్ శ్రీ రోషన్ అలీఖాన్ ప్రభృతులను చూడవచ్చు.

నేపాల్ ప్రభుత్వంపై కమ్యూనిస్టుల కుట్ర

చైనాకు అనుకూలంగా ప్రచారం సాగిస్తున్నట్టు ప్రభుత్వ పక్ష పత్రిక కథనం

ఖాట్మండూ, డిసెంబర్ 6

నేపాల్‌లోని బి. పి. కొయిరాలా మంత్రివర్గంపై ప్రజలలో అసంతృప్తిని కలిగించటానికి చైనా కమ్యూనిస్టుల సహాయంతో నేపాల్ కమ్యూనిస్టులు ప్రచారం సాగించి కుట్ర పన్నినట్లు ప్రభుత్వ పక్షపత్రిక "కల్పన"నేడు ప్రకటించింది.

నేపాల్‌లో కమ్యూనిస్టులు విరివిగా పంచిపెడుతున్న కమ్యూనిస్టు సాహిత్యానికి చైనా సహాయం పూర్తిగా ఉందని ఈ పత్రిక ఆరోపించింది.

చైనా నుంచి వచ్చిన ప్రమాదాన్నుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి భారత ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనపై తమ ప్రచారాన్ని కేంద్రీకరించి భారతీయ వ్యతిరేకతను ప్రోత్సహిస్తున్నారని ఈ పత్రిక వివరించింది.

భారత వ్యతిరేక ప్రచారాన్ని నిర్వహించేవారికి రహస్యంగా ధన సహాయం అందుతున్నదని కూడా ఈ పత్రిక ఆరోపించింది.

నేపాల్ ఉత్తరప్రాంతంలో తగినంత రక్షణ బందోబస్తును ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్నికోరుతూ ఆ ప్రాంతం నుంచి చాలా ప్రతినిధివర్గాలు వచ్చి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయని ఈ పత్రిక వివరించింది.

నేపాల్ మాజీ ప్రధాని శ్రీ తనకా ప్రసాద్ కొయిరాలా చేసిన ప్రకటనను ఈ పత్రిక ప్రస్తావించింది. ఆయన నాయకత్వాన ఉన్న సంయుక్త ప్రజాస్వామ్య సమితి సభ్యులే ఆయన అభిప్రాయాలతో ఏకీభవించలేదని, చైనాను సమర్థించే పోకడలు ఆయన ప్రకటనలో ఉండడమే దీనికి కారణమనీ ఈ పత్రిక వివరించింది.

నేపాల్ ఉత్తర సరిహద్దులలో ఉన్న వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేయవలసిందని హాల్కబర్ అనే మరో ప్రతిపక్ష పత్రిక ప్రభుత్వాన్ని కోరింది. నేపాల్‌లోని కొన్ని సరిహద్దు ప్రాంతాలలో చైనా ఏజంట్లు విద్రోహ చర్యలను జరుపుతున్నారని నేపాల్ కాంగ్రెస్ పక్షం ప్రధాన విప్ చేసిన ప్రకటనపై ఈ పత్రిక ఈ అభ్యర్థనను చేసింది.

అధిక సంఖ్యలో తిరుగుతున్నారనీ, అకారణంగా వీరీ ప్రాంతంలో ఉన్నారని భావించడానికి వీలులేదని ఈ ప్రకటనలో వీరు వివరించారు.

అంతరిక్షయానం చేసిన మర్కటం

ఉత్సాహంగా ఉన్నదట

నార్‌ఫాక్ (వర్జీనియా), డిసెంబర్ 6

సుమారు 55 మైళ్ళ ఎత్తు వరకు రాకెట్‌లో వెళ్ళి సురక్షితంగా భూమికి చేరిన మర్కటం నేడిక్కడకు తీసుకొని రాబడింది. అట్లాంటిక్ మహాసముద్రం లోనికి ఆకాశం నుంచి దిగిన ఈ మర్కటాన్ని గత శుక్రవారం అమెరికా డిస్ట్రాయర్ నౌక పైటికి తీసి నేడిక్కడకు తీసుకొని వచ్చింది. ఈ మర్కటాన్ని పరిశోధనలకై సాన్ అంటోనియో పరిశోధనాలయానికి విమానంలో పంపుతున్నారు. అంతరిక్షయానం చేసి వచ్చిన తరువాత ఈ మర్కటానికి చుట్టూ అమర్చబడిన ఉపకరణం నుంచి బయటికి తీయగానే ఆకలిగా ఉన్నట్లు కన్పించిందనీ, నౌకలో ఒక ఆపిల్ పండునూ, నారింజ పండునూ ఈ మర్కటం తిందనీ నౌక ఉద్యోగులు తెలియ జేశారు.

ఐ. ఎన్. టి. యు. సి. మహాసభలు

హైద్రాబాద్, డిసెంబర్ 7

వచ్చే ఫిబ్రవరిలో జరుగనున్న అఖిల భారత ఐ.ఎన్.టి.యు.సి. మహాసభలను జయప్రదం చేయవలసిందిగా నగరంలోని వివిధ శాఖల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షులు శ్రీ జి. సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

సభా ఏర్పాట్లకు 50 వేల రూపాయలు కావలసి ఉంటుందనీ, ఈ సభకు దేశం నలుమూలల నుండి ఐదువేల మంది ప్రతినిధులు వస్తారనీ, విదేశాల నుండి 400 మంది సౌహార్ద్ర ప్రతినిధులు కూడా యీ మహాసభలకు విచ్చేయనున్నట్లు వారు తెల్పారు.

నల్గొండలో రిక్షా డ్రైవర్ల సమ్మె విరమణ

నల్గొండ, డిసెంబర్ 7

రిక్షా కిరాయి తగ్గించాలని వంద మంది రిక్షా డ్రైవర్లు నవంబర్ 29 వ తేదీన ప్రారంభించిన సమ్మె గత గురువారం నాడు విరమించబడినది. రిక్షా యజమానులు, డ్రైవర్ల మధ్య వివాదాంశాలపై సమాధానం కుదిరిన కారణంగా యీ సమ్మె విరమణ జరిగింది.

రాష్ట్ర అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం

కమతాల బిల్లుపై సెలెక్ట్ కమిటీ నివేదిక సమర్పణకు గడువు పొడిగింపు

హైద్రాబాద్, డిసెంబర్ 7

భూకమతాల గరిష్ఠ పరిమితి, వ్యవసాయ క్షేత్రాల బిల్లు పరిశీలనకై నియమింపబడిన ఉభయ సభల సెలెక్టు కమిటీ నివేదిక సమర్పించవలసిన కాలాన్ని మార్చి 31 వరకు పొడిగించాలని కోరుతూ రెవెన్యూ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు ఆమోదించింది.

రాష్ట్ర అసెంబ్లీ శీతాకాల సమావేశాలు నేడే ప్రారంభమైనవి.

తీర్మానంపై కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ విషయంలో చట్టం చెయ్యడానికి అనవసరమైన ఆలస్యం జరిగితే, పరిమితికి మించి ఉన్న భూమిని భూస్వాములు అన్యాక్రాంతం చెయ్యడానికి వీలు కలుగుతుందని అన్నారు.

జాయింట్ సెలెక్టు కమిటీ నివేదిక సమర్పణకు ఒక నెలకు మించి గడువు పెంచరాదనీ, ఆ బిల్లును సత్వరంగా చట్టం చెయ్యడానికి గాను అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చెయ్యాలనీ ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చర్చలో కలుగ చేసుకొని ఈ బిల్లు విషయంలో అనవసర కాలయాపన చెయ్యడం ప్రభుత్వ ఉద్దేశ్యం కాదనీ, రాష్ట్రంలోపర్యటించి ఈబిల్లువిషయంలో ప్రజాభిప్రాయాన్ని సేకరించాలనీ, కొంత భోగట్టాను సేకరించాలనీ సెలెక్టు కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారనీ అన్నారు.

కమిటీ తన పర్యటన కార్యక్రమాన్ని పూర్తి చేయలేదు కనుకనే గడువు కోరవలసి వచ్చిందనీ, ఈ విషయంలో ప్రభుత్వాన్ని నిందించడం సబబు కాదనీ ముఖ్యమంత్రి అన్నారు.

భూఖండాల విభజనను నిరోధించే బిల్లుపై సెలెక్టు కమిటీ నివేదిక సమర్పణ గడువును మార్చి 31 వరకు పెంచాలని రెవెన్యూ మంత్రి చేసిన ప్రతిపాదనను కూడా సభ ఆమోదించింది.

ఆవుల, గేదెల హత్యా నిరోధపు బిల్లుపై సెలెక్టు కమిటీ నివేదిక గడువును మార్చి నెలాఖరు వరకు పొడిగించాలని కార్మిక మంత్రి చేసిన ప్రతిపాదనను కూడా సభ ఆమోదించింది.

ఈనాం సవరణ బిల్లుపై చర్చ

ఆంధ్ర ఈనాముల చట్టానికి ప్రతిపాదించబడిన సవరణ బిల్లుపై శాసన సభ

(మిగతా 4వ పేజీలో)

అపహృతులైన భారత పౌరులు

పాకిస్తాన్‌చే నల్గురి అప్పగింత

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

గత ఆగస్టు నెల నుంచి భారత భూభాగం నుంచి అపహరించబడిన 8 మంది పౌరులలో నలుగురిని తిరిగి పాకిస్తాన్ ప్రభుత్వం అప్పగించిందని విదేశాంగ మంత్రి, పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జె.యన్. హజరికా నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ డి.సి. శర్మ అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ మిగిలిన వారి విషయంలో కూడా ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని ఆయన అన్నారు. ఇండియా-పాకిస్తాన్ చర్చలలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

పర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్ష ఎన్నిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

1960-61 సంవత్సరానికి భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘాధ్యక్షుడుగా పూనాలోని కేసరి పత్రిక ఉప సంపాదకుడు శ్రీ యమ్. వి. సానే ఏకగ్రీవంగా ఎన్నుకొనబడ్డారు.

సోలోకుంభు ప్రాంతంలో పరిస్థితి ఆందోళనకరమని నేపాల్ కాంగ్రెస్ ప్రముఖుని ప్రకటన

ఖాట్మండూ, డిసెంబర్ 6

సోలోకుంభు ప్రాంతం (ఎవరెస్టు శిఖరం ఉన్న షెర్పాల నివాస ప్రాంతం) నేపాల్ కమ్యూనిస్టుల దేశద్రోహ కుట్రలవల్ల పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని నేపాల్ కాంగ్రెస్ ప్రధాన విప్ నేడొక ప్రకటన చేశారు.

ఈ ప్రాంతంలో ఈయన పర్యటించి వచ్చి నేపాల్ ప్రభుత్వ పక్ష పత్రిక కల్పనలో ఒక ప్రకటనను చేశారు. ఆ ప్రాంతంలో చైనా కమ్యూనిస్టుల మద్దతుతో నేపాల్ కమ్యూనిస్టులు దేశద్రోహ చర్యలకు పూనుకుంటున్నారని ఆయన వెల్లడించారు. ఆ ప్రాంతం నుంచి నేపాల్ సెనేట్‌కు ఎన్నికైన స్వతంత్ర లామా షెరింగ్ టెన్సింగ్ కూడా ఈయన ప్రకటనపై ఆయనతో పాటు సంతకం చేశారు. చైనా ఏజంట్లు మారు వేషాలతో ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో తిరుగుతున్నారనీ, అకారణంగా వీరీ ప్రాంతంలో ఉన్నారని భావించడానికి వీలులేదని ఈ ప్రకటనలో వీరు వివరించారు.

షెడ్యూల్డ్ కులాలకు రిజర్వేషన్ సౌకర్యం

రాజ్యాంగ సవరణ బిల్లుకు రాజ్యసభ ఏకగ్రీవ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

పార్లమెంట్‌లోను, శాసన సభలలోనూ షెడ్యూల్డు కులాల వారికి మరో పదేళ్ళపాటు రిజర్వేషన్ సౌకర్యం కల్పించటానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లును రాజ్యసభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించినది.

సభలో హాజరైన 169 మంది సభ్యులూ మంత్రి వివరించారు. సభ్యులు బిల్లుకు అనుకూలంగా ఓటు షెడ్యూల్డ్ కులాల విషయంలో చేశారు. ఎట్టి అభివృద్ధి జరగని కారణంగా పై

పార్లమెంట్ ఆమోదించిన బిల్లును బిల్లు ప్రవేశపెట్టబడినదని ఒకసభ్యుడు రాష్ట్ర శాసన సభలు పరిశీలించ వలసి చేసిన విమర్శను పండిత పంత్ ఖండించి ఉన్నది. కనీసం ఏడు శాసన సభలైనా చూడు.

బిల్లుకు ఆమోదాన్ని ప్రకటించిన అనంతరం పనివారలు వృత్తి రీత్యా అవతరం రాష్ట్రపతి సంతకానికి పంపడం లంబించే ఎలా పద్ధతులను మార్చి జరుగుతుంది. రాష్ట్రపతి ఆమోదించిన యంత్ర సౌకర్యంతో పనులు చేసేటట్లు తర్వాత బిల్లు అమలులోకి వస్తుంది. చర్యలను సూచించటానికిగాను ఒక

బిల్లుపై చర్చను ప్రారంభించిన సమ కమిటీ నియామకం జరిగినదని పండిట్ యంలో దాని లక్ష్యాలను గూర్చి పంత్ ఈ సందర్భంలో వెల్లడించారు.

సమితి పరిషత్తుల పథకం

శ్రీ వి.బి. రాజుగారి వ్యక్తికి సహకార మంత్రి ప్రశంస

వరంగల్, డిసెంబర్ 7

ప్రజాస్వామిక అధికార వికేంద్రీకరణ పథకాన్ని ఆదర్శప్రాయంగా తయారు చేసిన మాజీ ప్రణాళికా మంత్రి శ్రీ వి.బి. రాజు, డెవలప్‌మెంట్ శాఖ కార్యదర్శి శ్రీ సి.నరసింహం గారల కృషిని సహకార మంత్రి మెహిదీ నవాజ్‌జంగ్ ప్రశంసించారు.

వరంగల్లు జిల్లా పరిషత్తు ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ పంచాయతీ సమితులు భారత దేశానికి కొత్త గాదంటూ, గతంలో పంచాయతీ సమితులు యీ దేశంలో వ్యక్తిగత వివాదాలను పరిష్కరించటమనే పరిమిత పరిధిలో పని చేస్తూ వచ్చాయనీ, ఇప్పుడు ప్రజాభివృద్ధి కార్యక్రమాలన్నీ యీ సమితుల పరం చేయబడిందనీ సహకార మంత్రి అన్నారు.

బల్వంతరాయ్ మెహతా కమిటీ నివేదికను ప్రప్రథమంగా అమలు జరిపే గౌరవం ఆంధ్రప్రదేశ్‌కు దక్కిందంటూ, కమిటీ నివేదిక కనుగుణ్యంగా పరిపాలనా వికేంద్రీకరణ పథకాన్ని నిర్ధ వరచి, సమితులు, పరిషత్తుల బిల్లును ఆదర్శ ప్రాయంగా రూపొందించడంలో శ్రీ వి. బి. రాజు, సి. నరసింహం గారలు ప్రశంసనీయమైన కృషి చేశారన్నారు.

జిల్లా కలెక్టరు షమ్నీర్, శాసన సభ్యులు షుక్కూర్ బేగ్, యన్. రామచంద్రారెడ్డిగారలు కూడ సభలో ప్రసంగించారు.

జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ పి. ధర్మారెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆహార పరిస్థితిపై లోక్‌సభ చర్చ

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

లోక్‌సభ ప్రస్తుత సమావేశంలోనే దేశఆహార పరిస్థితిపై చర్చను జరుపుతుంది. సభా కార్యక్రమ సలహా సంఘం ఈ చర్చ నిమిత్తం 6 గంటల కాలాన్ని కేటాయించింది.

నాగార్జున సాగర్‌లో 40 వేల మంది కార్మికుల సమ్మె

హైద్రాబాద్, డిసెంబర్ 7

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆనకట్ట స్థలంవద్ద పనిచేస్తున్న 40 వేల మంది కార్మికులు నేడు సమ్మె చేసారు.

జీతభత్యాలను పెంచాలని కార్మికులు ఆందోళన చేస్తున్నారు.

పరిస్థితిని పరిశీలించే నిమిత్తం శాసన సభ్యుడు, ఐ.ఎన్.టి.యు.సి. అనుబంధ సంఘం అధ్యక్షుడు అయిన శ్రీ జి. వెంకటస్వామి నేడు నాగార్జునసాగర్‌కు వెళ్ళారు.

అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీలో మరో ముగ్గురు సభ్యుల చేరిక

హైద్రాబాద్, డిసెంబర్ 7

సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీకి చెందిన ముగ్గురు సభ్యులు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో చేరినట్టు స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

కాంగ్రెస్‌లో చేరిన సభ్యుల పేర్లివి: శ్రీయుతులు బి. కేశవరెడ్డి, గోకా రామలింగం, టి. హయగ్రీవాచారి.

పై ముగ్గురు సభ్యుల చేరికతో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ బలం 214 నుంచి 217 వరకు పెరిగినది.

హైద్రాబాద్, డిసెంబర్ 7

మహబూబ్‌నగర్ జిల్లాలో హైద్రాబాద్-రాయచూరు రోడ్డును 97వ మైలు నుంచి 112వ మైలు వరకు దుమ్ములేవని రోడ్డుగా మార్చేందుకు 227 వేల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది.

ముత్యాలమ్మ గూడెంలో దారిదోపిడీ

భువనగిరి, డిసెంబర్ 7

భువనగిరి తాలూకా ముత్యాలమ్మ గూడెంలో పట్టపగలు దారిదోపిడీ గత గురువారం నాడు జరిగింది.

నార్కట్‌పల్లి నుండి స్వగ్రామానికి నడిచివెళ్తున్న కంకరరెడ్డి అనేవానిపై దొంగలు దారిగాచి, మీదపడి, అతన్ని కత్తిపోట్లకు గురిచేసి, 500 రూపాయలు అతని వద్ద నుంచి లాక్కొని పోయారట.

నేడే చూడండి
జెమినీ సర్కస్
(ప్రాచ్యదేశాలలో సాటిలేని ప్రదర్శనం)
గోషామహల్ స్టేడియంవద్ద హైద్రాబాద్, ఫోన్:5723
రోజూ రెండు ప్రదర్శనాలు: సాయంకాలం 6-30, 9-30.
శని, ఆదివారాలలో మధ్యాహ్నం 3-30 కు మ్యాటినీ.
స్త్రీలకు గ్యాలరీలో మాత్రమే ప్రత్యేక ఏర్పాటు.

వికారి నామ సంవత్సరం

మంగళవారం, డిసెంబర్ 8, 1959

మార్గశిర శుద్ధ నవమి

నవమి: రా॥ 12-24

పూ. భా. ఉ॥ 11-31

వర్జ్యం రా॥ 9-22 మొ॥ 11-1కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు: 4950

మంగళవారం, డిసెంబర్ 8, 1959

క్రమశిక్షణ అవసరం

కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ నీలం సంజీవ రెడ్డి గారు వచ్చే రెండేళ్ళలోను గురుతర బాధ్యతలను నిర్వహించ వలసి ఉంటుంది.

సంజీవరెడ్డి గారి పదవీ కాలం లోనే తృతీయ పంచ వర్ష ప్రణాళిక రూపొందుతుంది; సాధారణ ఎన్నికలకు సన్నాహాలు చేయ వలసి ఉంటుంది. వచ్చే రెండేళ్ళలోను కాంగ్రెస్ అధ్యక్ష పదవిని నిర్వహించటం పెద్ద బాధ్యతతో కూడిన పని అనటానికి కారణం ఇదే.

శ్రీ సంజీవరెడ్డి గారిని వెంటనే ఎదుర్కొనే సమస్య కాంగ్రెస్‌లో క్రమశిక్షణా రాహిత్యం. ఉత్తర ప్రదేశ్, పంజాబ్ వంటి రాష్ట్రాలలో కాంగ్రెస్ వాదులలో తీవ్ర భేదాభిప్రాయాలు ఏర్పడి, ముఠా రాజకీయాలు తీవ్ర రూపం ధరించినవి. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ప్రతి రాష్ట్రంలోను పదవులకు సంబంధించిన కీచులాటలు ఎక్కువ కావచ్చు. ఈ అంతఃకలహాలను అణచివేసి కాంగ్రెస్ వాదులలో సంపూర్ణ ఐకమత్యాన్ని సాధించటం అత్యవసరం. దేశం నేడు అతి క్లిష్ట సమస్యలను ఎదుర్కొంటున్నది. చైనా దురాక్రమణ ఒక పెద్ద సవాలు. సరిహద్దు వివాదాలు శాంతియుతంగా పరిష్కారం కాగలవని మనం అంతా ఆశిస్తున్నాం. కాని చైనా ధోరణి మారని పక్షంలో ఎట్టి అవాంతరానైనా ఎదుర్కొనటానికి దేశం సంసిద్ధంగా ఉండాలి. పంచమాంగ దళంగా వ్యవహరించే వ్యక్తులు కొందరు ఉండటం దృష్ట్యా దేశరక్షణ బాధ్యతా నిర్వహణకు బలిష్ఠమైన పార్టీ అవసరం. ఈ బాధ్యతను నిర్వహించ గల బలిష్ఠమైన ప్రజాస్వామిక పార్టీ కాంగ్రెస్ ఒక్కటే. కాంగ్రెస్ వాదులలో పూర్తిగా ఐక్యత నెలకొనకపోతే, కాంగ్రెస్ ఈ బాధ్యతను నిర్వహించ జాలదు.

ఇక రెండవ విషయం ఏమిటంటే కాంగ్రెస్ ఒక వైపున నియంతృత్వపు శక్తులు, మరొక వైపున అభివృద్ధి నిరోధకులను ఎదుర్కోవలసి వస్తున్నది. ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని సాధించాలన్న లక్ష్యం, ప్రజాస్వామిక పద్ధతుల ద్వారా సోషలిస్టు సమాజాన్ని నిర్మించుకోవాలన్న లక్ష్యం నెరవేరాలంటే, కాంగ్రెస్ పార్టీ సమైక్యంగా కమ్యూనిస్టు పార్టీని, స్వతంత్ర పార్టీని ఎదుర్కోవటం అత్యవసరం. ప్రజల్లో ఎంతో పలుకుబడి ఉన్నా, కాంగ్రెస్ వాదులలో అనైక్యత వల్ల, వారు క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించటం వల్ల కాంగ్రెస్ కు పూర్వం పరాజయాలు సంభవించినవన్న విషయం అందరికీ తెలుసు. మన రాష్ట్రంలో కూడా కాంగ్రెస్‌కు అనేక సార్లు ఇట్టి పరాజయం పరాభవం సంభవించినది. సంస్థలో క్రమశిక్షణా రాహిత్యం పెచ్చు పెరిగిపోవటానికి ముఖ్య కారకులు ఉన్నత పదవులలో నున్న వారే. ఉన్నత పదవులలో ఉన్న వారు తమ అధికారాన్ని దుర్వినియోగం చేసి ముఠాలను కూడగట్టుకొనటం వల్ల, దుష్ప్రవర్తనకు పాల్పడిన వారిని పై అధికారులు శిక్షించక పోవటం వల్ల ఈ అనర్థం సంభవిస్తున్నది. క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన కాంగ్రెస్ వాదులపై కఠిన చర్యలు గైకొన్నట్లయితే, ఈ సమస్య ఏనాడో పరిష్కారమయ్యేది. నిజానికి క్రమశిక్షణ లోపించటం అన్న సమస్య తప్పించి కాంగ్రెస్‌లో మరొక లోపం లేనేలేదు. ఈ లోపాన్ని సరిదిద్దకపోతే కాంగ్రెస్ ఎంతటి అభ్యుదయకరమైన విధానాలను రూపొందించుకున్నా వాటి వల్ల ప్రయోజనం ఉండదు. అందుచేత, సంస్థ శ్రేయస్సు దృష్ట్యానేగాక, దేశ క్షేమం దృష్ట్యా కూడా శ్రీ సంజీవరెడ్డి గారు సంస్థలో క్రమశిక్షణా రాహిత్యాన్ని పూర్తిగా నిర్మూలించటానికి గట్టి చర్యలు గైకొనవలసి ఉంటుంది.

కొత్త గూడెం ఎరువుల ఫ్యాక్టరీ

డైరెక్టర్ల నియామకం త్వరలో సంభవమని ముఖ్యమంత్రి వెల్లడి

హైద్రాబాద్, డిసెంబర్ 6

కొత్తగూడెంలో 25 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మింపనున్న ఎరువుల ఫ్యాక్టరీకి డైరెక్టర్ల బోర్డును నియమించ డానికి ప్రభుత్వం నిశ్చయించింది. మూడు నాలుగు రోజులలో డైరెక్టర్ల పేర్లు కూడా ప్రకటించబడునని ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్న పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ అన్నారు.

సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరీ లాంటి సంస్థల నిర్వహణలో అనుభవం గల వారి సేవలను పొందే విషయమై ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ, ఇంజనీరింగ్ నిపుణుల విషయంలో ప్రభుత్వం యింకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరీకి నిపుణుల సలహా ఏర్పాటైన విధంగానే కొత్త గూడెం ఫ్యాక్టరీకి కూడా నిపుణుల సలహా లభించే పద్ధతిన ఏర్పాట్లు చేయబడునని కూడా వారు వెల్లడించారు.

సింగరేణిలో కొత్త గని ప్రారంభోత్సవం

సాలీనా మరో 10 లక్షల టన్నుల బొగ్గు త్రవ్వకం

కొత్తగూడెం, డిసెంబర్ 6

ఇచ్చటికి 25 మైళ్ళ దూరంలో ఉన్న రుద్రంపూర్ ప్రాంతంలో సింగరేణి గనుల జనరల్ మేనేజర్ శ్రీ యస్. కె. నర్సుండికర్ ఒక కొత్త బొగ్గుగనికి ప్రారంభోత్సవం జరిపారు. గౌతమఖని ప్రాంతాలలోని గనులలో ఇది అఖరుది. ఈ ప్రాంతంలో మొత్తం 6 కోట్ల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని అంచనా వేయబడింది. ఈ కొత్త గనిలో 10లక్షల టన్నుల బొగ్గు లభించ గలదు.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థి వసతి గృహాలకు కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6

ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల వసతి గృహ నిర్మాణానికి 1958 - 59 లో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం కొంత ఋణం మంజూరు చేసిందని రాజమండ్రిలోని నవభారతి గురుకుల రెసిడెన్షియల్ హైస్కూలులో విద్యార్థి వసతి గృహ నిర్మాణానికి 60 వేల రూపాయలు మంజూరు చేశామని యూనియన్ విద్యా మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి, నిన్న లోక్‌సభలో శ్రీ మధుసూదనరావు అడిగిన ప్రశ్నకు యిచ్చిన జవాబులో తెలియ జేశారు.

ఇండియా అభివృద్ధి కృషి పట్ల ఐసెన్‌హోవర్ ఆసక్తి

అమెరికాలోని భారత రాయబారి శ్రీ చాగ్లా వివరణ

బొంబాయి, డిసెంబర్ 6

స్వతంత్ర విధానాన్ని వదులు కొనకుండానే తన ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి చేసుకొనడానికి భారత దేశం చేస్తున్న కృషి పట్ల అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ఎక్కువ ఆసక్తిని కనబరుస్తున్నారని అమెరికాలోని ఇండియా రాయబారి శ్రీ చాగ్లా నేడిక్కడ అన్నారు. ఇతర దేశాల పర్యటన కంటె భారతదేశ పర్యటనకు ఆయన ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇస్తున్నారని కూడా శ్రీ చాగ్లా అన్నారు.

ఐసెన్‌హోవర్ భారత యాత్ర చాలా సాహసోపేతమైనదనీ, దూరదృష్టితో కూడినదనీ ఆయన అన్నారు. అమెరికావిధానాలన్నిటితోనూ మనం ఏకీభవించలేక పోయినా, అమెరికా శాంతి స్థాపనకు కృషి చేస్తున్నదన్న విషయం నిస్సందేహమైనదని ఆయన అన్నారు.

ప్రధాని నెహ్రూ, అధ్యక్షుడు ఐసెన్‌హోవర్లు శాంతిని కాంక్షిస్తున్నారనీ, ప్రపంచంలో ఉద్రేకాలు తగ్గాలని వారు కోరుతున్నారనీ, అందువల్ల వీరి సమావేశం వల్ల ప్రపంచ పరిస్థితికి ఎక్కువ లాభం కలుగుతుందనీ ఆయన అన్నారు.

అమెరికా విదేశాంగ కార్యదర్శి హెర్టర్, ఇండియా-చైనావివాదం పై వెల్లడించిన అభిప్రాయంపై విలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఆయన ప్రకటన చాలా మంది అమెరికా వారికే బాధ కలిగించిందనీ, ఈ విషయంలో ప్రధాని నెహ్రూ వైఖరిని వారు అభినందించారనీ శ్రీ చాగ్లా అన్నారు.

చైనా పట్ల ప్రధాని విధానం బలంగా లేదని ప్రథమంలో అమెరికన్లు భావించినా, క్రమంగా ఆయన విధానంలోని సబబును వారు గుర్తించారని శ్రీ చాగ్లా అన్నారు.

అగ్ని పరీక్ష

మనం ప్రవచించిన శాంతియుత సహజీవన సిద్ధాంతానికి సరిహద్దు వివాదం అగ్ని పరీక్ష వంటిదనీ, ఈ పరీక్షలో మనం విజయం సాధించినట్లు తాను భావిస్తున్నాననీ ఆయన అన్నారు. ఇండియా అనుసరిస్తున్న తటస్థ విధానాన్ని వారికి వివరించడం కష్టమైనదనీ, కాని మనం ప్రాథమిక సమస్యలపై తటస్థం వహించామనీ, వ్యక్తి స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, శాంతి స్థాపన మన ప్రధాన లక్ష్యాలని అమెరికన్లు గ్రహిస్తున్నారనీ శ్రీ చాగ్లా వివరించారు.

ప్రచ్ఛన్న యుద్ధంలో పాల్గొనకపోయినప్పటికీ తన భూభాగాల రక్షణ విషయంలో భారత దేశం ప్రమత్తతతో ఉండదనీ, అవసరమైతే ఎటువంటి త్యాగాలకైనా మనం వెనుదీయమనీ, వారు గ్రహించినట్లు శ్రీ చాగ్లా వెల్లడించారు. చైనాతో యుద్ధం చెయ్యాలన్నదిమన విధానం కాదనీ, అయితే యుద్ధానికి చైనా పూనుకుంటే మనం కూడా యుద్ధానికి దిగి సరిహద్దులను రక్షించు కొనగలమనీ ఆయన అన్నారు.

చైనాతో యుద్ధమే వస్తే తనకున్న సైనిక వసతులన్నిటినీ, భారత దేశం వినియోగించుకోగలదనీ, అవసరమైతే విదేశాలనుంచి సైనికసహాయాలను స్వీకరించ గలదనీ, అయితే రక్షణ ఒడంబడికలలో చేరకుండా ఉండడానికే భారత దేశం కృషి చేస్తుందని ఆయన వివరించారు.

ఈ వివాదంలో ఇండియా పట్ల అందరూ సానుభూతిని వ్యక్తం చేస్తున్నారనీ, అగ్రరాజ్యాల దురభిప్రాయానికి గురి కావలసి వచ్చినా లక్ష్యం చేయక చైనా తరపున వాదించిన భారత దేశంపై ఈ దురాక్రమణకు చైనా ఎందుకు ఒడిగట్టిందో వారు అర్థం చేసుకొన లేక పోతున్నారనీ శ్రీ చాగ్లా అన్నారు.

అమెరికా పెట్టుబడి అవకాశాలు

భారత దేశంలో పరిశ్రమల అభివృద్ధికి అమెరికా పెట్టుబడులు లభించే అవకాశం ఇప్పుడు ఎక్కువగా ఉందని ఆయన అన్నారు. ఆదాయపు పన్ను, పెట్టుబడులపై హామీ మొదలైన విషయాలపై అమెరికన్లకు కొన్ని అనుమానాలు ఉండేవనీ, ఈ విషయాలపై ఉభయ దేశాల మధ్య ఒడంబడికలు జరగడం వల్ల ఆ అనుమానాలు తొలగిపోయాయనీ శ్రీ చాగ్లా అన్నారు. అమెరికా పెట్టుబడిదార్లు, భారత పారిశ్రామికవేత్తలు సహకరించుకొనడానికి ప్రస్తుతం ఎక్కువ అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు.

ఆగ్నేయ రైల్వేలోని ఖరాగ్‌పూర్, బరగనాన్ స్టేషన్ల మధ్యనే ఒక్క వారం రోజులు టిక్కెటులేని ప్రయాణీకులను పట్టుకోవడం వల్లను, అదనపు సుంకం వాడా పట్టుకోవడం వల్లను మొత్తం 9884 రూపాయలు వసూలైనది. ఇదిగాక 118 మందిపై కేసులు పెట్టగా 271-82 రూపాయలు జరిమానా వసూలైనది.

కుజ, శుక్ర గ్రహాల పరిశీలనకు స్పుట్నిక్

రష్యన్ శాస్త్రవేత్తల ఆశాభావం

మాస్కో, డిసెంబర్ 6

కుజ, శుక్ర గ్రహాలకు కూడా స్పుట్నిక్‌ను పంపి చంద్రగ్రహం ఫొటోలను తీసినట్లుగానే ఫొటోలను త్వరలో తీయగలమని రష్యన్ శాస్త్రవేత్తలు ఆశిస్తున్నట్లు మాస్కో రేడియో నేడు ప్రకటించింది. అమెరికా శ్రోత ఒకరు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మాస్కో రేడియో ఈ విషయాన్ని ప్రకటించింది.

పంచశీల ప్రాధాన్యం

శ్రీమతి సిన్హా వివరణ

కాన్పూర్, డిసెంబర్ 6

ప్రపంచంలోని ప్రజలు ఇక్కడ ఉన్నా, కుజ, శుక్ర గ్రహాలవంటి ఇతర గ్రహాలకు వెళ్ళినా పంచశీల వారిలోనే ఉంటుందనీ, మానవులలోని మంచితనాన్ని వెలికి చిమ్మే గొట్టం వంటిదే సిద్ధాంతం అనీ శ్రీమతి తారకేశ్వరి సిన్హా ఇక్కడ అన్నారు. ప్రపంచ సమస్యలను చర్చించే భారత సంఘం శాఖ అధ్యర్యాన పంచశీలపై జరిగిన గోష్ఠిలో శ్రీమతి సిన్హా పాల్గొన్నారు. ఈ సిద్ధాంతం అపజయం పొందిందని భావించడం తప్పనీ, అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి ఈ సిద్ధాంతమే ఆచరణీయమని ఆగ్రరాజ్యాలు గుర్తించడమే దీని విజయానికి నిదర్శనమనీ ఆమె అన్నారు.

జర్మనీ సమైక్యత

ప్రధాని నెహ్రూ అభిప్రాయం

బాన్, డిసెంబర్ 6

జర్మనీ సమైక్యత పట్ల జర్మనీ ప్రజల భావాలు తనకు తెలుసుననీ, ఈ సమైక్యతావశ్యకతను తాను గుర్తించాననీ ప్రధాని నెహ్రూ పశ్చిమ జర్మనీ వార్తా సంస్థ కిచ్చిన ఒక టెలిగ్రాములో వెల్లడించారు.

గత వారం ప్రధాని నెహ్రూ జర్మనీ సమస్య పట్ల విలేఖరుల గోష్ఠిలో వెల్లడించిన అభిప్రాయాలను పురస్కరించుకొని ఈ వార్తా సంస్థ పంపిన తంతికి సమాధాన మిస్తూ ప్రధాని పై విధంగా తెలియ జేశారు.

ప్రస్తుత పరిస్థితులలో ఏ ప్రభుత్వమూ జర్మనీ సమైక్యతను అంగీకరించడం లేదనీ, ఈ విషయంలో ఒక ప్రభుత్వం విధించే షరతులను మరొక ప్రభుత్వం అంగీకరించడం లేదనీ తాను అభిప్రాయ పడుతున్నట్లు ప్రధాని నెహ్రూ ఈ టెలిగ్రాములో వెల్లడించారు. తాను వెల్లడించిన అభిప్రాయాలు ప్రభుత్వాలను గురించే కాని ప్రజలను గురించి కాదని ఆయన వివరించారు.

ఈ విషయంలో ప్రధాని ప్రకటనపై వివరణనుకోరుతూ పశ్చిమ జర్మనీ విదేశాంగ శాఖ కార్యాలయం భారత రాయబారికి లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది.

నాగా ప్రాంతంలో సాయుధ సంఘర్షణ

షిల్లాంగ్, డిసెంబర్ 6

నవంబర్ నెలాఖరులో నాగా కొండలు, టుయన్‌సాంగ్ ప్రాంతంలోని ఒక కుగ్రామంలో సైనికాధికారులుగా తిరుగుబాటుదారుల మధ్య సాయుధ సంఘర్షణ జరగ్గా 40 మంది మరణించినట్లు దిమాపూర్ కు వార్తలు అందినాయి. కాని ఈ వార్తలు యింతవరకు ధృవపడలేదు.

కొహిమాలో ఉంటున్న నాగా ప్రాంతం కమిషనర్ లూథ్రాతో టెలిఫోన్‌లో సంభాషించాలని ప్రయత్నించగా, ఆ టెలిఫోన్ లైన్ చెడిపోయింది.

అదనపు సైనిక దళాలను తిరుగుబాటు ప్రాంతానికి హుటాహుటి పంపి, పరిస్థితిని అదుపులోనికి తెచ్చినట్లు గూడా తెలుస్తోంది.

సౌరాష్ట్రలో ఆదర్శ గ్రామం

ఇరుగు పొరుగున ఉన్న అయిదు జిల్లాలలోని గ్రామ పంచాయతీలలో కెల్లా ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నిక అయి నిరుడు షీల్డును సంపాదించిన కిండర్ ఖేడా (జనాభా 875) గ్రామం నవభారత స్వరూపానికి సూచి ప్రాయమైనది.

సౌరాష్ట్రంలో మహాత్మా గాంధీ జన్మస్థానమైన పోర్‌బందరుకు 14 మైళ్ళలో ఉన్న యీ గ్రామం ప్రజలు సంఘీభావంతో పరస్పర సహకారంతో కృషి చేసి దానిని బాపూజీ కలలుగన్న-ఆదర్శ గ్రామాలలో ఒకటిగా తీర్చిదిద్దారు.

అభివృద్ధి బ్లాకులో అంతర్భాగం అయిన తర్వాత యీ గ్రామ పంచాయతీ అనేక మహత్తర విజయాలను సాధించింది. విద్యా రంగంలో ఇది సాధించిన ప్రగతి ముఖ్యంగా పేర్కొనదగింది. 1951-52 లో గ్రామీణులలో నూటికి 10 మంది మాత్రమే అక్షరాస్యులు కాగా, యీ నాడు పురుషులలో 80 శాతం, స్త్రీలలో 60 శాతం చదువసు, వ్రాయను నేర్చుకున్నారు. గ్రామ పాఠశాలలోని ఉన్నత తరగతి విద్యార్థులు సాంఘిక విద్యా కృషిని సోత్సాహంగా సాగిస్తున్నారు. వయోజనులకు సమాజ కేంద్రంలో తరగతులను ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థినులు మహిళల కోసం వివిధ ప్రాంతాలలో తరగతులను నిర్వహిస్తున్నారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే మూలకందం గనుక, వ్యవసాయాభివృద్ధికి పంచాయతీ ప్రథమ ప్రాధాన్యం ఇచ్చింది. విత్తనాలు, మేలు రకం పరికరాలను సరఫరా చేయడం, విక్రయ సౌకర్యాలను ఏర్పాటు చేయడం నిమిత్తం గ్రామస్థులు ఒక సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. విత్తనాల ఉత్పత్తికీ, పంటలు, పరికరాలకు సంబంధించిన ప్రయోగాల నిమిత్తం 20 ఎకరాలను కేటాయించారు. కాగా భూమి లేని కూలీజనం ఆవాసం నిమిత్తం 10 ఎకరాలు కేటాయించారు.

సహకార సంఘం సభ్యులే కరకట్టలు పోయడం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పశు సంపద అభివృద్ధి విషయంలో కూడా కృషి జరిగింది. గ్రామంలో ఉన్న 900 పశువులు, ఉత్తమ జాతి సంతతి పుట్టేట్టు చూడడానికి, ఒక మేలిజాతి ఆబోతును పోషిస్తున్నారు. పశుపోషణ విషయంలో కూడా శ్రద్ధ వహిస్తున్నారు.

ఇక గ్రామీణులకు కావలసిన వస్త్రాలు నూటికి 60 వంతులు గ్రామంలోనే తయారు అవుతున్నాయి. వచ్చే రెండేళ్లలో వస్త్రం విషయంలో గ్రామం స్వయం పోషకం కాగలదని ఆశించబడుతోంది. ఈ వస్త్రోత్పత్తి కార్యక్రమం వల్ల గ్రామంలోని ప్రతి వ్యక్తికీ పని దొరుకుతుంది. 100 చర్కాలను ఏర్పాటుచేశారు. ఏడాదిలో వడికే మొత్తం 30 మణుగుల నూలును స్థానిక నేత పని వారికి సరఫరా చేసి గుడ్డను నేయిస్తున్నారు. గ్రామంలో ఒక నూనె గానుగ పెట్టి, నూనె విత్తులు ఆడించి గ్రామానికి కావలసిన వంట నూనెలన్నీ తయారు చేయించు కుంటున్నారు.

ఆర్థికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలకు తోడు, ప్రజల ఆరోగ్య సంరక్షణ, సాంఘిక శ్రేయస్సు కోసం కూడా పంచాయతీ కృషి చేస్తున్నది. ప్రజా సౌకర్యాలకు సంబంధించిన అనేక కార్యక్రమాలు మొత్తం రు. 30,586 ఖర్చుతో నిర్వహించబడ్డాయి. ఇందులో మూడిట రెండు వంతులు అంటే 19,785 రూపాయలు ప్రజలు నగదు రూపంగా నేమి, ధాన్యం రూపంగా నేమి, శ్రమదానం రూపంగా నేమి విరాళంగా ఇచ్చారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి వనరులలో పరిశుభ్రమైన మంచినీటి బావి, మంచినీటిని నిల్వ చేసే ఒక టాంకు, మంచి నీటి సరఫరా గొట్టాలు, పంచాయత్ ఘర్, సమాజ కేంద్రం, గ్రామ పాఠశాల, గోశాల, విశ్రాంతి మందిరం, బస్సు స్టాండు ముదలైనవి ఉన్నాయి.

పంచాయతీ ఒక గ్రామ పాఠశాలను, ఒక బాల మందిరాన్ని, ఒక శిశు గ్రంథాలయాన్ని, ఒక ఆట స్థలాన్ని ఏర్పాటు చేసి వాటిని నిర్వహిస్తోంది. బాలలకు పౌర విధులు బోధించి, గ్రామ సంక్షేమ కార్యకలాపాల నిర్వహణకు వారిని సన్నద్ధుల్ని చేయడానికి ఒక "బాల పంచాయతీ" ఏర్పాటు చేశారు. విద్యార్థులే ఇందులో సభ్యులు. గ్రామంలోని యువకులూ, వారు ఏర్పాటు చేసిన యువక మండలి, వయోజన విద్యా తరగతులను నిర్వహించడంలో తోడ్పడుతూనే గ్రామంలో క్రీడా, విశ్రాంతి కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. సామాజిక రేడియో కూడా వారి ఆధీనంలోనే వుంది.

ఒక పోలీసు గ్రామ స్త్రీలలో ఇది సరకన్నదూ కనివిని ఎరుగనంత చైతన్యం వెల్లివిరిసింది. వారు ఒక మహిళా మండలాన్ని ఏర్పాటు చేసుకున్నారు. మహిళలకు వృత్తి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. గ్రామం సర్వ విధాలా పరిశుభ్రంగా ఉండేట్టు చూస్తున్నారు. కిండర్ ఖేడాలో అస్పృశ్యత పూర్తిగా నిర్మూలమైపోయింది. గడచిన అనేక ఎళ్లుగా ఇందుకు సంబంధించి ఒక్క కేసుకూడా విచారణకు రాలేదు.

గ్రామీణులు తాము పొదుపు చేసిన చిన్న మొత్తాలలో జాతీయ ప్రణాళికా పత్రాలను కొంటున్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబం కొద్దో గొప్పో యీ విధంగా పెట్టుబడి పెట్టింది. కిండర్ ఖేడా జాతి పిత కలలుగన్న ఆదర్శ గ్రామంగా తయారు అవుతోంది. అయితే గ్రామ పంచాయతీ తాను సాధించిన విజయాలతో సంతృప్తి చెందలేదు. ఈ గ్రామ సర్పంచ్ శ్రీ దాదాభాయ్ నిరుడు షీల్డును స్వీకరిస్తూ ఇలా అన్నారు:

"మాకు లభించిన గౌరవానికి కృతజ్ఞులం. మిగిలి పోయిన పనిని పూర్తి చేయడానికి మేము ఇంకా ఎంతో కష్టపడి పని చేయవలసి ఉందనే విషయం ఈ బహూకరణ వల్ల మాకు మరింత స్పష్టంగా తెలిసి వచ్చింది."

రోడ్డు-రైలు రవాణా పోటీ

తగ్గించడానికి కృషి జరగాలని శ్రీ పీటర్ ఆల్వారేస్ సూచన

మధుర, డిసెంబర్ 6

రోడ్డు-రైలు రవాణా పోటీవల్ల రైల్వేలఆదాయం బాగాతగ్గిపోతున్నదని రైల్వే మెన్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ పీటర్ ఆల్వారేస్ నేడిక్కడ అన్నారు.

దేశంలో మొత్తం 130 వేల లారీలు రోడ్డు రవాణాలో పాల్గొంటున్నాయనీ, ఇందులో 10 వేల లారీలే రైల్వే రవాణాతో పోటీ పడుతున్నాయనుకున్నా యీ పోటీ వల్ల 30 కోట్ల రూపాయల రైల్వే ఆదాయం దెబ్బతింటోందనీ, ఈ పోటీని తగ్గించి, రవాణాన్ని క్రమబద్ధం చేసేందుకు ఏర్పాట్లు జరగాలనీ శ్రీ ఆల్వారేస్ అన్నారు.

పాశ్చాత్య దేశాలలో సరుకు రవాణాను రైల్వేలకు ప్రభుత్వం సబ్సిడీ యిస్తుండగా, ఇండియాలో రైల్వే రవాణా ఆదాయంలో ఎక్కువ భాగం ప్రభుత్వ ఖజానాకు వెళ్తున్నదని శ్రీ ఆల్వారేస్ తెల్పారు.

ఉత్పత్తి పెంచడంలో పని వారలకు ప్రోత్సాహం కల్గించేందుకై రైల్వే వర్క్‌షాపుల్లో ప్రవేశ పెట్టిన 'ప్రేరక పత్రములు' (ఇన్ సెన్‌టివ్ బాండ్సు) జారీ చేసే పద్ధతిని అన్ని శాఖలలోను ప్రవేశ పెట్టాలని శ్రీ ఆల్వారేస్ అన్నారు.

రైల్వేల ఆదాయం తగ్గి పోకుండా పని వారు కూడా ప్రయత్నించాలనీ, ఈ విషయంలో రైల్వే బోర్డు, రైల్వే పని వారు సమిష్టిగా కలసి పని చేయాలనీ వారు సూచించారు.

సిక్కు గురుద్వారాలకు ఎన్నికలు

మాస్టర్ తారాసింగ్ ప్రకటన

పాటియాలా, డిసెంబర్ 6

త్వరలో జరగనున్న సిక్కు గురుద్వారా ఎన్నికలు పంజాబీ సుబా కావాలన్న సిక్కుల వాంఛకు బ్లైబిసైటు వంటివని మాస్టర్ తారాసింగ్ నేడిక్కడ ప్రకటించారు.

ఈ ఎన్నికలు జరిగిన తరువాత స్వతంత్ర పార్టీతోకాని, ప్రజా సోషలిస్టు పార్టీతోకాని అకాలిదళం ఒడంబడిక కుదుర్చుకొనడం జరుగు తుందని ఆయన అన్నారు. గురుద్వారా ఎన్నికలలో ఓడిపోయినా పంజాబీ సుబా ఉద్యమాన్ని తానువిరమించనని, పంజాబులో కాంగ్రెస్ దుష్పరిపాలనను ప్రతిఘటించడం కూడా తన కార్యక్రమాలలో ఒకటనీ ఆయన అన్నారు.

అశోక్ మెహతా సమర్థన

పంజాబీ భాషా రాష్ట్రానికై అకాళీదళం ఉద్యమాన్ని పి.యస్.సి. నాయకులు అశోక మెహతా, యన్. జి. గోరేలు నేడు సమర్థించారు. అకాళీదళం సమావేశాలలో ఆఖరి రోజున వీరు ప్రసంగించారు. పంజాబీ భాషా రాష్ట్ర నిర్మాణాన్ని తమ పార్టీ సమర్థించగలదని శ్రీ మెహతా అన్నారు. కాంగ్రెస్ నాయకులకు తర్క బుద్ధి లేదనీ, ప్రజలు ఉద్యమాల ద్వారా వారి కోర్కెల విషయమై ఒత్తిడి చేసినప్పుడే వాటిని అంగీకరిస్తారని ఆయన అన్నారు. గురుద్వారాల వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యాన్ని వారు నిరసించారు.

జనసంఘం-కమ్యూనిస్టు పార్టీ సభ్యుల కొట్లాట

బొంబాయి, డిసెంబర్ 5

నేటి రాత్రి జన సంఘం-కమ్యూనిస్టు పార్టీ సభ్యులు బైకులా కమ్యూనిస్టు పార్టీ ఆఫీసు ఎదుట ఒకరిపై మరియొకరు సోడాబుడ్డి, రాళ్ళు రువ్వుకున్నట్లు పోలీసులు ప్రకటించారు. పార్టీ ఆఫీసుకు ఎదురుగా రోడ్డుమీద ఒక ప్రకటనను జన సంఘం వారు వ్రాయబోతుండగా కమ్యూనిస్టులు అడ్డు పెట్టినట్లు తెలుస్తున్నది. కాని జన సంఘంవారు కమ్యూనిస్టుల అభ్యంతరాన్ని లెఖ్ఖచేయనందువల్ల ఈ కొట్లాట జరిగినట్లు తెలుస్తున్నది. ఎవరికీ గాయాలు తగులలేదు.

విదేశాంగ విధానంలో మార్పు స్వాతంత్ర్యానికే ముప్పు

శ్రీ కృష్ణమీనన్ హెచ్చరిక

బొంబాయి, డిసెంబర్ 6

ప్రపంచంలోని రాజ్యకూటాల చర్యలలో భాగస్వాములుగా ఉండరాదన్న మన వైదేశిక నీతిని మార్పు చెయ్యడం జరిగితే, కష్టపడి సంపాదించిన స్వతంత్రానికే ముప్పు కలుగ వచ్చునని రక్షణ మంత్రి శ్రీ మీనన్ నేడిక్కడ హెచ్చరించారు.

అందువల్ల విదేశాంగ విధానాన్ని మార్చే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

శ్రీ మీనన్ నేడిక్కడ అభ్యుదయ సంఘం సమావేశంలో ప్రసంగించారు.

చైనా పట్ల భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి ప్రజల మద్దతు లేదని కొందరు స్వప్రయోజన పరులు జరుపుతున్న ప్రచారానికి మోస పోవద్దని ఆయన హెచ్చరించారు. మన విదేశాంగ విధానం నెహ్రూ వ్యక్తిగత విషయం కాదనీ, ఆయన రూపొందించిన ఈ విధానాన్ని ప్రజా ప్రతినిధి సంస్థయైన పార్లమెంట్ ఆమోదించిందన్న విషయాన్ని విస్మరించ వద్దన ఆయన అన్నారు.

చైనా దురాక్రమణ చర్యల పట్ల ఎవరూ ఆందోళన చెందనక్కరం లేదనీ, ఈ సంఘటనలు పెద్దపెట్టున యుద్ధానికి దారి తీసే అవకాశం లేదని ఆయన అన్నారు.

ఇప్పటి వరకు దేశ రక్షణకు సైన్యాలను భారత ప్రభుత్వం వినియోగించ లేదనీ, శాంతి కాముక దేశమైనందువల్ల తన సరిహద్దులను సైన్య సహాయంతో రక్షించవలసి ఉంటుందని భారత ప్రభుత్వం భావించ లేదనీ ఆయన అన్నారు.

భారత ప్రభుత్వం ఆలస్యంగా చర్యలు తీసుకుందన్న విమర్శలకు సమాధాన మిస్తూ, దూరంలో, దుర్గమ ప్రదేశాలలో ఉన్న గస్తీ స్థావరాలు సవాజమైన కారణాల వల్ల త్వరితంగా వార్తలను పంపడం సాధ్యం కాదనీ, ఈ కేంద్రాలు యుద్ధాన్ని నిర్వహించడానికి కాక సమాచారాన్ని పంపడానికి మాత్రమే ఉద్దేశించ బడ్డాయనీ శ్రీ మీనన్ వివరించారు.

మామూలుగా మూడు దక్షిణాది సంస్థలు ఏర్పాటు చేసిన ఒక బహిరంగ సభలో శ్రీ మీనన్ తరువాత ప్రసంగించారు.

సైనికదళాలలో నైతిక స్థైర్యం అత్యున్నత స్థితిలో ఉన్నదనీ, రాజకీయ కలహాలు ఈ స్థైర్యాన్ని భంగపరచ లేవనీ ఆయన అన్నారు. సైనిక దళాలలోని వారు తమ బాధ్యతలను పూర్తిగా గుర్తించి ఉన్నారనీ, సరిహద్దు రక్షణ విషయంలో ఏమరుపాటు తగదని గ్రహించారనీ ఆయన అన్నారు.

చైనా, భారత సంబంధాలను ఆయ

చిన్న మొత్తాల పొదుపు
నిజామాబాద్ జిల్లాకు ప్రథమ స్థానం

హైదరాబాద్, డిసెంబర్ 6

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం లో ఆంధ్ర ప్రదేశ్‌లో నిజామాబాద్ జిల్లా ప్రథమ స్థానం వహించినది. ఈ జిల్లాకు 22.5 లక్షలు కోటా నిర్ణయించగా, 25 లక్షల రూపాయలు పోగుపడినవి.

ఈ సందర్భంలో రెవెన్యూ బోర్డు ప్రథమ సభ్యులు శ్రీ ఉన్నిత్తన్ జిల్లా కలెక్టర్ కృషిని అభినందిస్తూ సందేశం పంపారు.

బాన్, డిసెంబర్ 15

యుద్ధ కాలంలో స్తంభింప చేయబడిన జర్మనీ ఆస్తులపై ఆదాయాలను విడుదల చేయడానికి భారత ప్రభుత్వం అంగీకరించినట్లు జర్మనీ విదేశాంగ శాఖ నేడు ప్రకటించింది. అయితే 5 వేలకు మించి విలువ గలిగిన ఈ ఆస్తులను భారతదేశంలోనే పెట్టుబడి పెట్టాలనీ భారత ప్రభుత్వం షరతు విధించినట్లు తెలుస్తున్నది.

గమనిక

ఆస్తులను (ఇండ్లు, స్థలములు మొదలైనవి) అమ్మదలచినగాని, కొనదలచినగాని వెంటనే మాతో సంప్రదించండి:

ది మోడరన్
గవర్నమెంట్ & పబ్లిక్ ఆక్షనర్స్
మాలకుంటరోడ్, హైదరాబాద్
ఫోన్: 5837.

రు. 6/ కు వాచి

15 జ్యూయల్స్ రిస్టు వాచి 5 ఏండ్ల గ్యారంటీతో రు. 6-కు మా చెయిన్ సిస్టమ్ స్కీంద్వారా దొరుకును. పోస్టేజి అదనం. మా కామినీ నెంటును ప్రచారం చేడానికి ఈ స్కీము ప్రవేశ పెట్టబడినది. పూర్తి సంతృప్తి కలుగును. లేనిచో సొమ్ము వాపసు. నేడే వ్రాయండి:

London Commercial Co.
P. B. 2 (W-55) Amritsar.

సుఖాంత చలన చిత్రము

దగ్గు నివారించబడును

నా దగ్గు రరింద రేసంత ఎక్కువైంది నేను పరిష్కార పని చేశాను. గొంతు మరియు గుండె నిర్జలైన పెప్సు పీపా కోసం వరాసరి నా మంచిని వ్యాపారి వద్దకు వెళ్లింది. ఈ రుచిగల పెప్సు నిర్జలను తప్ప రించుకుంటూ, నా దగ్గు కూడా మైంది.

అందరి శరీరకర అవిరుదు క్రిములను నిర్మూలించినది. ఇప్పుడు నేను గొంతు మరియు గుండె నిర్జలైన పెప్సును ఎల్లప్పుడూ దగ్గి దుంచుకొంటున్నాను.

పెప్సు

గొంతు మరియు గుండె నిర్జలు దగ్గులు, రొమ్ము పరిశేములు, గొంతు నొప్పులు, జలుబులకు. మందుల వ్యాపారులందరి వద్దను దొరకును.

నా. ఇ. ఫుల్‌పోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.,

సోల్ ఏజంట్లు: దాదా అండ్ కో 86, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3.

ఆంధ్రప్రదేశ్‌లో సహకార ఉద్యమ వ్యాప్తి

హైదరాబాద్, డిసెంబర్ 6

రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో యింకా 5 వేల సహకార సంఘాలు ఏర్పాటు చేయవలసి వున్నది. ఇవి ఏర్పడితే ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రతి గ్రామంలోను సహకార సంఘం ఏర్పడినట్లవుతుంది.

రాష్ట్రంలో 548 పెద్ద యెత్తున సహకార సంఘాలున్నాయి. పెద్దతరహా సంఘాల ఏర్పాటును ప్రభుత్వం ప్రోత్సహించడం గత ఏప్రిల్ నుండి మానివేసింది. వెనుకబడిన ప్రాంతాలలో నాల్గయిదు గ్రామాలకు కలిపి ఒక సహకార సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోన్నది.

రెండవ ప్రణాళికా కాలంలో 150, మూడవ ప్రణాళికా కాలంలో 550 పరపతి సంఘాల యూనియన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించి, ఐదు సంవత్సరాల పాటు ఈ యూనియన్‌లకు సిబ్బంది ఖర్చు భరించడానికి గాను 475 వేల రూపాయలు కేటాయిస్తోన్నారు ఒక్కొక్క సంఘానికి సిబ్బంది సబ్సిడీ క్రింద 900 రూపాయలు చెందుతుందట

ద్వితీయ ప్రణాళిక పూర్తి అయ్యేసరికి రాష్ట్రంలో 16,500 గ్రామీణ సహకార సంఘాలు ఏర్పడతాయి. వీటన్నింటిని పునరుజ్జీవన పరచాలి. ద్వితీయ ప్రణాళికా కాలంలో 6000 సొసైటీలను, తృతీయ ప్రణాళికా కాలంలో 5 వేల సొసైటీలను పునరుజ్జీవన పరుస్తారట దీనికి 83 లక్షల 46 వేలు ఖర్చవుతుంది.

గత మార్చి ఆఖరుకు ఆంధ్రప్రదేశ్‌లోని సహకార సంఘాల మొత్తం సభ్యత్వం 12 లక్షల 77 వేలు ఉన్నది. అంటే గ్రామీణ కుటుంబాలలో 24 శాతముకు సహకార వ్యవస్థలో పాల్గొంటున్నారన్న మాట. ద్వితీయ ప్రణాళికాంతాన్నానికి సభ్యత్వాన్ని 20 లక్షలకు పెంచి, 40 శాతం గ్రామీణ కుటుంబాలకు సహకార వ్యవస్థలో పాలు ఉండేట్లు చూడాలని ప్రభుత్వం కృషి చేస్తోన్నది తృతీయ పంచవర్ష ప్రణాళికాంతాన్నానికి, గ్రామీణ కుటుంబాలన్నీ, సహకార వ్యవస్థలలో పాల్గొనాలనీ, సహకార సంఘాల సభ్యత్వం 50 లక్షలకు పెంచాలనీ జాతీయ అభివృద్ధి మండలి వారు లక్ష్యం నిర్ణయించారు.

కాలేజీ విద్యార్థుల వక్తృత్వ పోటీలు
హిందీ విద్యార్థి సమ్మేళన సందర్భంగా

హైదరాబాద్, డిసెంబర్ 7

ఆంధ్రప్రదేశ్ కాలేజీ విద్యార్థుల హిందీ వక్తృత్వ పోటీలు ఆదివారం నాడు వివేక వర్ధనీ కళాశాలలో జరిగాయి తృతీయ ఆంధ్రప్రదేశ్ హిందీ విద్యార్థి సమ్మేళన సందర్భంగా యీ పోటీలు శ్రీ ద్వారకనాథ త్రిపాఠీగారి అధ్యక్షతన జరిగాయి. హిందీ టీము రోలింగు కప్పు ఆర్ట్సు కాలేజికి, హిందీయేతర టీముల కప్పు నిజాంకాలేజికి వెళ్ళాయి. రజనీవాస ఛాందర్‌కు ప్రథమ బహుమతి, మాధవరావుకు ద్వితీయ బహుమతి బసంగబడెను. హిందీయేతర డిబేట్‌లో మాధవరావుకు ప్రథమ బహుమతి, ప్రఫుల్ల చంద్ర టోలియాకు ద్వితీయ బహుమతి యివ్వబడెను.

హైదరాబాద్‌లో నేషనల్ స్టేడియం

న్యూఢిల్లీ డిసెంబర్ 5

హైదరాబాద్‌లోని ఘోషామహల్ మైదానం లోని పోలీసు స్టేడియం వద్ద ఒక క్రీడా శాలను నిర్మించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రూ. 1,18,000 లు గ్రాంటుగా యివ్వాలని కోరిందని, 1958-59 లో క్రీడా రంగాల నిర్మాణానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి 1,18,1000 రూ.లు, కేరళ ప్రభుత్వానికి 40 వేలూ, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి 1,67,828 రూ. లు, అస్సాం ప్రభుత్వానికి 1,27,800 రూ.లూ, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని నిన్న లోక్ సభలో శ్రీ ఎం.ఆర్. కృష్ణ అడిగిన ప్రశ్నకు యిచ్చిన జవాబులో కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ కె ఎల్ శ్రీమాలి తెలియ జేశారు.

అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

మైసూరులో నేటి నుంచి జరుగనున్న అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాలకు రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్, ప్రధాని నెహ్రూ నేడు తమ శుభాకాంక్షలను అందచేశారు. జాతిశక్తి యుక్తులకు ఆ జాతి యువకులే చిహ్నమనీ, భవిష్యత్తులో యువజనులే నాయకత్వ బాధ్యతలు స్వీకరించ వలసి వున్నందున ఇటువంటి అవకాశాలను వారు సద్వినియోగం చేసుకొన గలరనితాము ఆశిస్తున్నామనీ ఈ సందేశంలో వారు వెల్లడించారు.

పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం
23 సంస్థలలో పథకం అమలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు కూడా భాగస్వామ్యాన్ని కల్గించే పథకాన్ని ప్రస్తుతం 23 సంస్థలలో అమలు జరుపబడిందని నేడు లోక్ సభలో కార్మిక శాఖా మంత్రి శ్రీ నందా శ్రీ విఠల్‌రావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ పథకాన్ని 40 సంస్థలలో అమలు చెయ్యాలని ప్రథమంలో తలపెట్టినా, కొన్ని సమస్యల దృష్ట్యా 23 సంస్థలలో మాత్రమే అమలు జరుపబడిందని ఆయన అన్నారు.

ఇక ముందు పరిస్థితులు సక్రమంగా వున్న సంస్థ లన్నిటిలోనూ ఈ పథకాన్ని ప్రవేశపెట్టే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన సూచించారు. ఇంత వరకు ఈ సందర్భంలో జరిగిన అభివృద్ధిని ఫిబ్రవరిలో జరుగనున్న సదస్సులో సమీక్షించిన తరువాత భవిష్యత్తుకు సంబంధించిన చర్యలను రూపొందిస్తామని ఆయన అన్నారు.

ప్రస్తుతానికి పారిశ్రామిక సంబంధాలు మెరుగుగా ఉన్న సంస్థలలోనే ఈ పథకం అమలు జరుపబడిందనీ, ఒకటి కంటె ఎక్కువ కార్మిక సంఘాలున్న సంస్థలలో అమలు జరుప లేదనీ ఆయన అన్నారు.

సంయుక్త యాజమాన్య సంఘాలను స్థాపించిన సంస్థలలో పరిస్థితి తృప్తికరంగా ఉన్నట్లు అచ్చటి నుంచి వస్తున్న నివేదికల వలన తెలుస్తున్నదని కార్మిక మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ యల్. యన్. మిశ్రా శ్రీ రామకృష్ణ గుప్త అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అంబర్ చరఖా శిక్షణ కొరకు నిరశన దీక్ష?

నాగర్‌కర్నూలు, డిసెంబర్ 5

నాగర్ కర్నూలులోని ఖాదీ గ్రామ వికాస డెవలప్‌మెంట్ ట్రస్టు వారు అంబర్ చరఖా శిక్షణ తరగతులు ప్రారంభించే విషయమై అదుగో ఇదిగో అని వాయిదాలపై వాయిదాలు వేస్తున్నారట. శిక్షణ తరగతులు ఎప్పుడు ప్రారంభమౌతాయని మహిళలు చాలా మంది తహతహ లాడుతున్నారట.

కాబట్టి వెంటనే అంబర్ చరఖా శిక్షణ తరగతులు ప్రారంభించాలనీ, లేకుంటే, ఆ తరగతులు ప్రారంభించే వరకు తాము నిరశన దీక్ష పూన నంకల్పించినట్లు డాక్టర్ బి. వి. గోపాలరావుగారు ఖాదీ గ్రామ వికాస డెవలప్‌మెంట్ ట్రస్టు వారికి నేడు నోటీసు పంపారు.

బోధన్ తాలూకాలో ఎరువుల పంపిణీ
సక్రమంగా జరుగుతున్నట్లు విచారణలో వెల్లడి

బోధన్, డిసెంబర్ 6

బోధన్ తాలూకాలో రసాయనిక ఎరువుల పంపిణీ విషయమై వచ్చిన ఆరోపణలన్నీ ఆధార రహితమనీ, వ్యవసాయ శాఖ ద్వారా ఆ తాలూకాలో ఎరువులు సక్రమంగానే పంపిణీ అవుతున్నాయనీ, యీ విషయమైవచ్చిన ఆరోపణలను విచారించిన మీదట వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తెలియ పరిచారు.

తాలూకాలో ఎరువులు సక్రమంగానే పంపిణీ అవుతున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ వైద్యా, మున్సిపల్ కౌన్సిలర్ గోవిందులు, ఇంకా మరి కొందరు కాంగ్రెస్ నాయకులు ప్రకటనలు చేశారు.

వెల్మాల గ్రామంలో ప్రసూతి కేంద్రం

నిజామాబాద్, డిసెంబర్ 6

వెల్మాల గ్రామంలో ప్రసూతి కేంద్రానికి, డిప్యూటీ కలెక్టర్ ఫరీద్ మిర్జా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు నవీపేట జిల్లా పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ మాణికేశ్వరరావు దేశాయి గారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కాశీనాథరావు, రామకృష్ణయ్య గాలుర సభలో ప్రసంగించారు.

బొంబాయి ప్రాంతీయ కాంగ్రెస్ అధ్యక్షుడుగా రతిలాల్ గాంధీ ఎన్నిక

బొంబాయి, డిసెంబర్ 6

బొంబాయి ప్రాంతీయ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడుగా ప్రముఖ కాంగ్రెస్ వాది శ్రీ రతిలాల్ యమ్. గాంధీ ఎన్నుకొన బడ్డారు. కార్యవర్గ సభ్యులు 18 మందికి 12 మంది ఎన్నికలు కూడా జరిగాయి. కేంద్ర ఆహార మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ కూడా ఈ ఎన్నిక సమావేశంలో పాల్గొన్నారు.

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం
వరంగల్లులో ప్రదర్శనం

హైదరాబాద్, డిసెంబర్ 4

కేంద్ర రేడియో సమాచార మంత్రిత్వ శాఖ తాలూకు ప్రకటనలు, దృశ్య ప్రచార డైరెక్టర్ కార్యాలయం వారు వరంగల్లులో ఏర్పాటు చేసిన జాతీయ చిన్న మొత్తాల పొదుపు ఉద్యమ ప్రదర్శనం దేశ ఆర్థిక పురోభివృద్ధి కృషికి సామాన్య పౌరుడు తాను ఆదాచేసిన చిన్న మొత్తాలను వినియోగాన్ని ప్రోత్సహించడానికి విశేషంగా తోడ్పడుతుంది.

చిన్న మొత్తాలను పొదుపు చేయవలసిన అవసరం ఆదా చేయడానికి ఉత్తమమైన పద్ధతి, దేశ పురోభివృద్ధికి చిన్న మొత్తాల పుపయోగం, పెట్టుబడి మార్గాలు మొదలైన విషయాలు ప్రజలకు తేటతెల్లం చేయడానికి ఆ ప్రదర్శన నిర్వాహకులు చక్కటి ఏర్పాట్లు చేశారు. జంతువులు స్వతహాగానూ, మానవులు అవసరం వుండి ఆదా చేస్తారనీ, జాతీయ చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం ప్రయోజనాలను వివరించే చిత్రాలూ, ప్రజా సామాన్యం యొక్క జీవిత ప్రమాణాలను పెంపొందించడానికి దేశ వ్యాప్తంగా నిర్మిస్తున్న అభివృద్ధి ప్రాజెక్టులను వివరించే పటం, అన్ని వర్గాల ప్రజలూ ఆ ఉద్యమానికి తోడ్పడగల అవకాశాలను వివరించే ఫొటోలూ, ఆప్రదర్శనంలో వున్నాయి. చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం ప్రయోజనాలను ప్రశ్నలు - సమాధానాల రూపంలో తెలియచేయడానికి ప్రత్యేక ఏర్పాటు చేయబడింది కూడా.

అభ్యుదయ యువక సమితి ఎన్నికలు

హైదరాబాద్, డిసెంబర్ 6

అభ్యుదయ యువక సమితి మూడవ సర్వసభ్య సమావేశం శ్రీ ఎ. హనుమంతరావు అధ్యక్షతను నేడిక్కడ జరిగింది. సమితికి సంబంధించిన వివిధ సమస్యలపై చర్చలు జరిగిన తర్వాత నూతన సంవత్సరానికి శ్రీ జి. హనుమంతరావు అధ్యక్షులుగా ఎన్నుకొనబడ్డారు. ఉపాధ్యక్షులుగా శ్రీ యాదవ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎస్. రాజా, కార్యదర్శిగా శ్రీ యమ్. వి. బ్రహ్మచారి, కోశాధిపతిగా శ్రీ పి వి. భీమశంకరన్, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు వి. వెంకటేశ్వరరావు, యమ్. జె. హుసేన్, ఎ. అబ్రహామ్, కె. నర్సింగరావు, జి.ఆర్. గోవిందరాజ్, యన్. యస్. ప్రభాకరరావులు ఎన్నుకొనబడినారు. ఎన్నికల అనంతరం విందుతో సమావేశం ముగిసింది.

భారతీయ దళిత జాతుల సంస్థ
కార్యవర్గం ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబర్ 5

భారతీయ దళిత జాతుల సంఘానికి 1959-60 సంవత్సరానికి నూతన కార్యవర్గ సభ్యుల పేర్లను ఆ సంఘాధ్యక్షుడు శ్రీ బి. యస్. మూర్తి ప్రకటించారు. రైల్వే మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ ఉత్తర ప్రదేశ్ మంత్రి శ్రీ సీతారామ్, మైసూర్ మంత్రులు శ్రీ యన్. రాచయ్య, శ్రీ బి. బసవ లింగప్ప, మద్రాసు మంత్రి శ్రీ కక్కన్‌లు ఈ కార్యవర్గంలో ఉన్నారు. ఈ సంఘం కార్యదర్శులుగా పార్లమెంట్ సభ్యులు శ్రీయుతులు యమ్. ఆర్. కృష్ణ, కన్నయలాల్ వాల్మీకి, ఆర్. యల్. బంగ్లేగార్లు నియమింపబడ్డారు.

అంతర్జాతీయ వ్యవసాయదారుల సమాఖ్య
ప్రతినిధులకు ఢిల్లీలో పౌర సన్మానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 5

అంతర్జాతీయ వ్యవసాయదారుల సమాఖ్య 11వ సమావేశానికి హాజరైన ప్రతినిధులు అధ్యక్షుని గౌరవార్థం ఢిల్లీ కార్పొరేషన్ సన్మానం జరిపినది. ఢిల్లీ పౌరుల పక్షాన సమాఖ్య అధ్యక్షునికి, ప్రతినిధులకు మేయర్ శ్రీ త్రిలోక్‌చంద్ శర్మ సన్మాన పత్రం సమర్పించారు.

పంజాబ్ మంత్రివర్గం
బర్తరఫ్ చెయ్యాలని తిరుగుబాటుదార్ల కోర్కె

అమృతసర్, డిసెంబర్ 6

పంజాబ్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి, రాష్ట్రంలో దిగజారి పోతున్న పరిపాలనా సౌష్ఠవం, శాంతి భద్రతల పరిస్థితిని విచారించడానికి హైకోర్టు న్యాయ మూర్తులతో ఒక విచారణ సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలని పంజాబ్ కాంగ్రెస్ తిరుగుబాటుదార్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

వీరి సమావేశానికి పార్లమెంట్ సభ్యుడు జైపాల్ సింగ్ అధ్యక్షత వహించారు

బంగారాన్ని, నల్లమందును దొంగతనంగా ఎగుమతి చెయ్యడం నానాటికీ అధికం అవుతున్నదనీ, నేరాలు విపరీతంగా జరుగుతున్నాయనీ వీరు విమర్శించారు.

ఈ మధ్య జరిగిన కాంగ్రెస్ సంస్థ ఎన్నికలను రద్దు చేసి అఖిల భారత కాంగ్రెస్ సంఘం పర్యవేక్షణలో నూతన ఎన్నికలను జరపాలని కూడా వీరు కోరారు.

హిందీ రాజ భాష
బొంబాయి మంత్రి ప్రసంగం

బొంబాయి, డిసెంబర్ 6

హిందీ భాషను రాష్ట్ర భాష అనడం కంటె, రాజ భాష అనడం సముచితమని బొంబాయి ఆరోగ్య ఉప మంత్రి డాక్టర్ ఎన్. ఎన్. కైలాస్ అన్నారు.

ఉత్తర బొంబాయిలోని మాతుంగాలో, రాష్ట్ర భాషా ప్రచార సభ 28 వ వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ, భారతీయ భాషలన్నీ రాష్ట్ర భాషలే నంటూ హిందీకి రాజ భాష అని నామకరణం చేయడం సముచితంగా ఉంటుందన్నారు. ఇదేవిధంగా వివిధ రాష్ట్రాల ప్రభుత్వ అధికార భాష లన్నింటికి గూడా రాజ భాషలని నామకరణం చేయదగునన్నారు.

స్వంత భవనం అంటూ ఇంతవరకు లేకపోయినా, ఉత్తర బొంబాయిలో ఏటా పదిహేను వందల మందికి యీ సంఘం వారు హిందీ విద్యా బోధన చేస్తున్నారనీ, ఇలాంటి సంస్థ భవన నిర్మాణానికి ప్రభుత్వం రుణం యివ్వడం రూపంలో సహాయ పడగలదని శ్రీ కైలాస్ అన్నారు.

హిందీ ప్రచారసభ కార్యదర్శి శ్రీ రంగనాథం గారు మాట్లాడుతూ, ఇంత వరకు యీ సంఘం తరఫున 30 వేల మంది హిందీ భాషేతరులకు హిందీ నేర్పినట్లు తెల్పారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ లక్ష్మణన్ గారు లోక్ సభా స్పీకర్ అనంతశయనం అయ్యంగార్, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర హోం మంత్రి పంత్, బొంబాయి ముఖ్య మంత్రి ఛవాన్ ప్రభృతుల నుండి వచ్చిన సందేశాలను చదివారు.

ఈ వార్షికోత్సవం సందర్భంలోనే కవి సమ్మేళనం, హిందీ నాటిక ప్రదర్శనం జరిగాయి.

కేంద్ర రవాణా ఉప మంత్రి రాజ బహదూర్ హిందీ భాషా ప్రచారానికి తృతీయ ప్రణాళికలో పెద్ద మొత్తమే కేటాయించ బడునని సూచించారు.

శ్రీమతి కైలాస్ విద్యార్థులకు సర్టిఫికేట్లు, బహుమతులు యిచ్చారు. ఈ సంవత్సరం యీ సంస్థ తరఫున వివిధ హిందీ పరీక్షలకు హాజరైన విద్యార్థులలో 500 మంది ప్యాసయ్యారు.

ప్రజారోగ్య సమస్య
శ్రీ మొరార్జీ విజ్ఞప్తి

బొంబాయి, డిసెంబర్ 6

ప్రకృతి సిద్ధమైన విరుగుళ్ళకు ప్రాధాన్యాన్ని ప్రజలు ఇచ్చేటట్లు చేయ గలిగినచో ప్రజారోగ్య సమస్యను వైద్యుల సహాయం లేకుండానే పరిష్కరించవచ్చని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ నేడిక్కడ అన్నారు.

చిన్న చిన్న రుగ్మతలకు మందులను వాడడం పట్ల ఆయన విముఖతను వెల్లడించారు. ఇండియా సువిశాలమైన దేశం కనుక అన్ని ప్రాంతాలలోనూ వైద్యశాలలను స్థాపించడం సుసాధ్యం కానప్పటికీ, ఈ సమస్య ప్రాధాన్యతను గుర్తించి ప్రణాళికలలో ప్రాధాన్యతనాన్ని ప్రభుత్వం ఇచ్చిందని ఆయన అన్నారు.

కొద్ది రోజుల క్రితం వరకూ ప్రతి తల్లికీ చిన్న చిన్న రుగ్మతలను నివారించడం తెలిసి ఉండేదనీ, ఆధునిక వైద్య సౌకర్యాలు రావడం వల్ల చిన్న రుగ్మతలకుకూడా వైద్యులపై ఆధారపడటం జరుగుతున్నదని ఆయన అన్నారు.

శ్రీ మొరార్జీ నేడిక్కడ జరిగిన ఒక వైద్య సభలో ఉపన్యసించారు.

భోపాల్, డిసెంబర్ 6

మధ్యప్రదేశ్ మూడవ తరగతి, నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల కార్యవర్గ సభ్యులు ముగ్గురు మూడు రోజుల నుండి నిరశన వ్రతం సాగిస్తున్నారు. గత అక్టోబర్ 7వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సమ్మెలో పాల్గొన్న కొందరు ఉద్యోగులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలకు నిరసనగా వీరీ నిరసన వ్రతం ప్రారంభించారు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త

ఉస్మాన్ గంజ్, హైదరాబాద్ ఆం.ప్ర.
ఫోన్: నెం. 4255

సోమవారం, 7-12-59

సన్న బియ్యము	76-0-0	86-0-0
దొడ్డుబియ్యము	55-0-0	57-8-0
అక్కుల్లు బి॥	54-8-0	56-8-0
	70-4-0	75-0-0
19 నెం. బియ్యము	57-0-0	60-8-0
గొల్టె బియ్యము	53-0-0	....
తెల్ల జొన్నలు	50-0-0	52-0-0
చట్టి ,,	40-0-0	42-0-0
పచ్చ ,,	37-8-0	40-0-0
పసుపు	111-0-0	125-0-0
ఎర్ర కందులు చి॥	48-0-0	...
పెసలు	47-8-0	49-8-0
మినుములు	46-0-0	51-12-0
శనగలు	42-0-0	...
ఉలవలు	84-0-0	85-0-0
నెల్లము	56-12-0	67-8-0
మిర్చి	180-0-0	800-0-0
చింతపండు	120-0-0	190-0-0
ఉల్లిగడ్డ	22-0-0	26-0-0
గోధుమలు	84-0-0	92-0-0
మక్క గోధుమలు	81-0-0	82-00
కుసుమలు	55-0-0	56-0-0
నువ్వులు	92-0-0	105-0-0
ఇలాతిపలుకు చి॥	65-0-0	...
ఇలాతిపలుకు పె॥	80-0-0	85-0-0
ఆముదాలు	68-0-0	...
పత్తిగింజలు	31-0-0	41-0-0
నూనె	17-5-0	...
కందిపప్పు పె॥	80-0-0	88-4-0
కందిపప్పు చి॥	60-0-0	78-0-0
మినప పప్పు	70-0-0	72-0-0
పెసర పప్పు	70-0-0	72-0-0
శనగ పప్పు	46-0-0	51-0-0
సిరిశనగ పప్పు	59-0-0	76-0-0
లంక పప్పు	47-0-0	51-0-0
ధనియాలు	112-8-0	135-0-0
ఇలాతికాయ	65-0-0	83-0-0

శ్రీనగర్, డిసెంబర్ 5

కాశ్మీర్ వేతన నిర్ణాయక సంఘం సూచనలపై ప్రభుత్వ నిర్ణయం సోమవారం ప్రకటించ బడునని ప్రధాని బక్షీ వెల్లడించారు. సెలవు రోజులు తగ్గించే విషయమై ప్రభుత్వం ఏమీ ఆలోచించ లేదని వారన్నారు.

హైదరాబాద్, డిసెంబర్ 6

సిర్సిల్క్ ఫ్యాక్టరీ 1958 జనవరి 1 తేదీ నుంచి సప్లయి చేసిన ఆల్కహాల్ స్పిరిట్‌లపై గ్యాలనుకు 5 రూపాయల పైసల చొప్పున విధిస్తూ ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ ఉత్తర్వు జారీ చేశారు.

ఖమ్మం, డిసెంబర్ 6

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా శ్రీ శీలం సిద్దారెడ్డి ఏకగ్రీవంగా గత ఆదివారం నాడు ఎన్నికయ్యారు

హైదరాబాద్, డిసెంబర్ 7

భారత సంగీత విద్యా సమితి వారు ముషీరాబాద్‌లో ఆదివారం నాడు సైకిలు ఉత్సవం జరిపారు 250 మంది సైక్లిస్టులు వైనారు. భారత కమ్యూనిస్టు పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ ఉత్సవం జరిపారు తర్వాత ప్రయిమరీ స్కూలు వద్ద జరిగిన సభలో వెంకట రంగం నాయుడు, సి స్వామి, పి వెంకటస్వామి మొదలు ఉపన్యసించారు.

ది సిర్సిల్క్ లిమిటెడ్

సిర్పూర్-కాగజ్ నగర్ (సెంట్రల్ రైల్వే)

—: మేనేజింగ్ ఏజంట్లు :—

బిర్లా బ్రదర్స్ ప్రయివేట్ లిమిటెడ్

మామూలు సహజసిద్ధమైన సిల్కును ఏవిధంగానూ తీసిపోని రీతిని అసిటేట్ రేయిన్ నూలును, ఇతర రకాల నూలును విలక్షణంగా తయారు చేసే ఆధునిక యంత్రాలు గల పరిశ్రమలో అగ్రగణ్యమైనది

సుందరమైనవి * మన్నికైనవి

తేలికైనవి * ప్రకాశవంతమైనవి

తూర్పు దేశాలలో ఎక్కడా కూడా అసిటేట్ పద్ధతిని సిల్కును తయారు చేసే ఫ్యాక్టరీ లేదన్నది గమనార్హం.



పాడుపడిన కాలువ తిరిగి ప్రవహిస్తున్నది

—ప్రజల స్వయంకృషి ఫలితంగా

జమ్మూ-కాశ్మీరు రాష్ట్రంలోని రామహాల్ ఇలాకా కర్నా బ్లాకులో ఉన్నర మైళ్ల పొడవున వున్న ఒక చిన్న కాలువ ఎంతోకాలం నుండి పాడుపడి ఉపయోగం లేకుండా పడిఉంది.

ఆ ప్రాంతంలో నివసించే సుమారు 400 మంది ఈ కాలువను బాగు చేయాలని సంకల్పించారు. మట్టితీసి, గట్లు వెడల్పుచేసి, ఎత్తుగాపోసి, ప్రవాహానికి అడ్డుగా వుండిన రాళ్లు తీసివేసి, కాలువను శుభ్రపరచారు. ఇప్పుడు కాలువలో నీరు చక్కగా ప్రవహిస్తున్నది; సమీప గ్రామాలలోని ఎన్నో ఎకరాల భూమికి నీటిని అందిస్తున్నది.

స్వయం సహాయం, స్వచ్ఛంద సేవ వలన ఎన్నెన్నో సౌకర్యాలు సమకూరుతాయి; ఎంతో ముందంజవేయ శక్యతామ

ప్రణాళికకు సహకార మివ్వండి మీ మేలుకు మీరు కృషిచేయండి

DA-59

కమ్యూనిస్టు దేశాలతో ఒడంబడికలు

కృషి చేయగలనని అంకారాలో ఐసెన్‌హోవర్ ప్రకటన

అంకారా, డిసెంబర్ 7

ప్రపంచ శాంతి స్థాపనకు తాను ఎప్పుడూ కృషి చేయగలమనీ, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ నాయకులతో పరస్పరాంగీకారములై, అమలు చెయ్యడానికి అనువైన ఒడంబడికలను చేసుకొనడానికి ప్రయత్నించగలమనీ అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ టర్కీ అధ్యక్షుడు బాయర్ చేసిన విందులో మాట్లాడుతూ అన్నారు.

"మన సిద్ధాంతాల పట్ల పూర్తి నమ్మకంతోనూ, భగవంతుని పట్ల పరిపూర్ణ విశ్వాసంతోనూ మనం కోరే లక్ష్యాన్ని చేరడానికి మనస్ఫూర్తిగా కృషి చేయగలము" అని ఐసెన్‌హోవర్ ప్రకటించారు.

టర్కీ దేశం సాధించిన ఘన విజయాలను అభినందించి, అమెరికా, ఇతర మిత్ర రాజ్యాలు టర్కీ ఆర్థికాభివృద్ధికి, రక్షణ కృషికి సర్వదా తోడ్పడగలవని ఆయన అన్నారు. ఈ సంయుక్త కృషి తప్పక విజయం పొందగలదని, ఉత్సాహవంతులైన టర్కీ ప్రజలను ప్రపంచంలో ఏ శక్తీ నిరుత్సాహ పరుపజాలదని ఆయన అన్నారు.

తొలి వార్తలు

అమెరికా అధ్యక్షుడు విమానంలో నేడిక్కడకు రాగానే ఆయనకు విమానాశ్రయంలో బ్రహ్మాండమైన స్వాగతం ఇవ్వబడింది. టర్కీ అధ్యక్షుడుబాయర్‌తో ఆయన టాపుకాపీ భవనంలో అంకారా నగర వీధులలో నుంచి పోతుండగా వేలాది ప్రజలు దారికిరు ప్రక్కలా నించుని హర్షధ్వానాలు చేశారు. అంకారా వంటి నగరంలో ఇంత బ్రహ్మాండమైన స్వాగతాన్ని తానిదివరకు ఎప్పుడూ చూచి యుండ లేదని ఐసెన్‌హోవర్ అన్నారు. టర్కీలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాట్య బృందాలు ఆయన పర్యటన సమయంలో వీధులలో నాట్యం చేశారు.

విమానాశ్రయంలో అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ప్రసంగిస్తూ ఎనిమిది సంవత్సరాలకుపూర్వం తాను అంకారా సందర్శించినప్పటికీ, ఇప్పటికీ ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలు చాలా బలపడ్డాయనీ, టర్కీ అధ్యక్షుడు బాయర్‌తోనూ, ఇతర నాయకులతోనూ ఉభయ దేశాలలోనూ ఎదుర్కొనే సమస్యలపై తాను చర్చించగలనని అన్నారు. అంకారాలో ఉన్న నవ టర్కీ వ్యవస్థాపకుడు కెమల్ పాషా సమాధికి వెళ్ళి ఆయన ఒక పుష్పగుచ్ఛాన్ని ఆ సమాధిపై ఉంచారు.

నాయకులతో చర్చలు

ఆ తరువాత టర్కీ అధ్యక్షుడు బాయర్, ప్రధాని మెండారిస్, విదేశాంగ మంత్రి జోర్లులతో సమాలోచనలు జరిపారు.

అంకారా విశ్వవిద్యాలయం ఐసెన్‌హోవర్‌కు గౌరవ బిరుదాన్ని ప్రసాదించింది.

టర్కీ నాయకులతో ప్రచ్ఛన్న యుద్ధ పరిస్థితిని గురించి అమెరికా అధ్యక్షుడు సంభాషణలు జరుపగలరని తెలుస్తున్నది. రష్యా నిరాయుధీకరణ ప్రతిపాదనలను ఆమోదించే ముందు చాలా మెలకువతో ప్రవర్తించాలని టర్కీ అమెరికాను హెచ్చరించింది. సెంటో వ్యవస్థ భవిష్యత్తుపై గూడా ఆయన టర్కీ నాయకులతో సంభాషణలు జరుపగలరని తెలుస్తున్నది.

ఆర్థికాభివృద్ధిలో రైల్వేల స్థానం

శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

వ్యవసాయాన్ని భారీపెత్తున అభివృద్ధి చేయడానికీ, భారీపరిశ్రమల అభివృద్ధికీ ప్రస్తుతమనం పూనుకొన్నందున మన ఆర్థిక వ్యవస్థకు రైల్వేలు ఇరుసులవలె ఉన్నాయని రైల్వే మంత్రి జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ అన్నారు. రైల్వేలు ప్రధాన పాత్రవహించనిదే ఆర్థిక పరిస్థితిలో గణనీయమైన అభివృద్ధిని సాధించడం సాధ్యం కాదని ఆయనఅన్నారు. ద్వితీయ ప్రణాళికలో రైల్వేల రవాణాశక్తి సుమారుగా 50 శాతం అదనంగా పెంచవలసి వస్తుందనీ, రైల్వేల స్థానాన్ని అర్థం చేసుకొనడానికి ఈ ఒక్క విషయాన్ని గమనిస్తే చాలనీ ఆయనఅన్నారు. మనదారిద్ర్యంపైనా, వెనుకబడిన తనంపైనా సాగిస్తున్న ఆర్థిక యుద్ధంలో మన విధాన నిర్ణేతలు రైల్వేల ప్రాధాన్యాన్ని చక్కగా గుర్తించారని ఆయన వివరించారు.

అంతర్జాతీయ రైల్వే కాంగ్రెస్ ఆరవ సభకు శ్రీజగ్‌జీవన్‌రామ్ ప్రారంభోత్సవం చేస్తూ పై విధంగా అన్నారు.

ఈ కాంగ్రెస్‌కు హాజరైన డివాస మాట్లాడుతూ భారతరైల్వేలను లాభాపేక్షతో కాక సాంఘికాభివృద్ధి లక్ష్యానికి అనువుగా నిర్వహించడం అభినందనీయమనీ, ప్రపంచంలో భారత, జపాన్ రైల్వేలలో ప్రయాణం చాలా చౌకనీ అన్నారు.

వరకట్నాల బిల్లు

లోక్‌సభలో సభ్యుల సమర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

వర కట్నాల బిల్లు ప్రథమ పఠనాన్ని లోక్‌సభ నేడు పూర్తి చేసింది. ఈ బిల్లుపై నేడు జరిగిన చర్చలలో 5 గురు స్త్రీ సభ్యులు ప్రసంగించి బిల్లును సమర్థించారు. కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి పార్వతీ కృష్ణన్ ప్రసంగిస్తూ ఈ బిల్లును ఆమోదించడంతోటే వర కట్నాల ఆచారం తగ్గదనీ, అయితే ప్రజల సాంఘిక దృక్పథానికి ఈ బిల్లు ఒక కుదుపును కలుగ జేస్తుందనీ అన్నారు.

చర్చలకు శ్రీ హాజర్నవీసు సమాధానమిస్తూ కన్యల తల్లి తండ్రులకు బాధాకరంగా కట్నాల రూపంలో ఆస్తిని పొందడాన్ని ఈబిల్లు నిషేధిస్తుందనీ, సంతోష పూర్వకంగా తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఇచ్చే బహుమతులను నిషేధించ బడవనీ అన్నారు. ఈ నిబంధనలను అతిక్రమించిన వారికి ఎటువంటి శిక్షను విధించాలో సభవారే నిర్ణయించాలన్నారు. ఈ శిక్ష విషయాన్ని అందుకు సంబంధించిన మేజిస్ట్రేటు నిర్ణయానికి వదలితే బాగుంటుందని తాను వ్యక్తిగతంగా భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

ఢిల్లీ కమ్యూనిస్టు సభలో గలభా

న్యూఢిల్లీ, డిసెంబర్ 6

ఢిల్లీ పారిశ్రామిక ప్రాంతమైన నజఫ్‌గర్ ప్రాంతంలో కమ్యూనిస్టులు సభ పెట్టగా గలభా చెలరేగింది. మూడు వందల మంది కమ్యూనిస్టేతర పక్షాల వాలంటీర్లు కమ్యూనిస్టు వ్యతిరేక నినాదాలివ్వడంతో ప్రారంభమైన ఘర్షణలో ముగ్గురికి దెబ్బలు తగిలాయి.

సమయానికి పోలీసులు జోక్యం కలిగించుకొని, శాంతి పరిస్థితులు నెలకొల్పిన తర్వాత తిరిగి సభ జరిగింది. సభలో నెహ్రూ విదేశ విధానాన్ని సమర్థిస్తూ చైనా ప్రధానికి నెహ్రూ వ్రాసిన లేఖలోని ప్రతిపాదనలు ప్రాతిపదికగా ఉభయ దేశాల మధ్య రాజీ సంభాషణలు జరగాలని తీర్మానించారు

అంతర్జాతీయ రైల్వే కాంగ్రెస్ సభ

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

అంతర్జాతీయ రైల్వే కాంగ్రెస్ అసోసియేషన్ సభలు ఢిల్లీలో నేడు ప్రారంభమైనాయి.

ఈ సమావేశంలో ఆస్ట్రియా, బెల్జియం, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, ఇటలీ, జపాన్, నెదర్లాండ్సు, స్వీడన్, స్విట్జర్లాండ్, ఇంగ్లండ్, రష్యా దేశాలు పాల్గొంటున్నాయి.

మూడు రోజుల సమావేశానంతరం, ప్రతినిధులంతా ప్రత్యేక రైలులో బయలుదేరి, దేశంలోని ముఖ్య రైల్వే కేంద్రాలను, ఇతర యాత్రాస్థలాలను సందర్శిస్తారట. 1887 నుండి ఈ సంస్థలో భారత దేశం సభ్యత్వం పొంది వున్నది. 1925 నుండి పర్మనెంటు కమిషన్‌లో ఇండియాకు సభ్యత్వం వున్నది.

కేరళ ఎన్నికలు

శ్రీ గోపాలన్ విశ్వాసం

సూరత్, డిసెంబర్ 7

రాబోయే కేరళ ఎన్నికలలో కమ్యూనిస్టులు, వారి మిత్రులు అధికస్థానాలను గెలుచుకొనగలరని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ గోపాలన్ నేడిక్కడ అన్నారు. 20 నెలలపాటు తన పాలనలో ప్రజలకు కమ్యూనిస్టులు చాలా మేలుచేశారనీ, దానికి ప్రతిఫలంగా తమకు విజయం లభిస్తుందనీ ఆయన అన్నారు. శ్రీ గోపాలన్ నేడిక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడారు. కేరళ ఎన్నికలు కేరళ ప్రజలకే కాక, దేశంలోని ప్రజాస్వామ్య పక్షాలన్నిటికి సంబంధించినవని శ్రీ గోపాలన్ అన్నారు.

శ్రీ గోపాలన్ ప్రసంగిస్తుండగా కొందరు కమ్యూనిస్టు వ్యతిరేక నినాదాలను చేశారు. కొద్దిపాటి రాళ్ళను విసరడం కూడా జరిగింది.

కార్పొరేషన్ దుకాణాలు

పూర్తి కాలం తెరచివుంచక పోవడానికి కారణం

హైద్రాబాద్, డిసెంబర్ 7

కార్పొరేషన్ దుకాణాలకు ధారాళంగా ఆహార పదార్థాలు (బియ్యం, గోధుమలు, చక్కెర) సరఫరా కాకపోవడంవల్ల చాలా సమయాలలో కార్పొరేషన్ దుకాణాలు మూసివుంచవలసి వస్తున్నదని కార్పొరేషన్ అధికార ప్రతినిధి నేడు వివరించారు. అంతేగాని, ఆహార పదార్థాల పంపిణీలో కార్పొరేషన్ దుకాణాల లోపమేమీ లేదని వారు స్పష్టపరిచారు.

ధారాళంగా సరుకులు సప్లయి చేయించాలని ప్రభుత్వానికి తెలియజేయబడినట్లు గూడా ఆ ప్రతినిధి తెలిపారు.

సుమారుగా 12 వేల మంది ప్రజలకు ఒక దుకాణం చొప్పున హైద్రాబాద్ కార్పొరేషన్ వివిధ వార్డులలో మొత్తం 58 సరసరధర దుకాణాలు నిర్వహిస్తున్న విషయం పాఠకులకు విదితమే. ఇటీవల కొన్ని ముఖ్యమైన పేటలలో ఐదారు రోజులు ఈ కార్పొరేషన్ దుకాణాలు మూసి ఉంచడం వల్ల బయలుదేరిన అపోహలను ఆ ప్రతినిధి ఖండిస్తూ, పై విధంగా పరిస్థితిని వివరించారు.

జైళ్లలో స్వయం పోషకత్వం

పరిశీలనలో ఉన్న ఉత్తర ప్రదేశ్ పథకాలు

లక్నో, డిసెంబర్ 7

ఉత్తరప్రదేశ్ జైళ్ళ శాఖ వారు రెండు కొత్త స్కీములను సిద్ధపరిచారు. ఒక స్కీము ప్రకారం జైళ్లలోని ఖైదీల అన్న, వస్త్రాల విషయంలో ఆయా జైళ్లు స్వయంపోషక మౌతాయట.

ఉత్తరప్రదేశ్ జైళ్లలో సగటున రోజుకు 36 వేల మంది ఖైదీలు ఉంటున్నారు. వీరి అన్న వస్త్రాలకు మాత్రమే ఏటా 64 లక్షలు ఖర్చవుతుంది.

రెండు స్కీములు ఆమోదించడం జరిగితే, ప్రభుత్వానికి సుమారు 75 లక్షలు ఖర్చు పొదుపు అవుతుందట.

స్థానిక సంస్థల ఎన్నికల పోటీలు

శ్రీ కృపాలనీ అభిప్రాయం

అలహాబాద్, డిసెంబర్ 6

స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయ పక్షాలు తమ తమ పక్షాల తరపున పాల్గొన రాదనీ, ప్రజాభిమానాన్ని చూరగొన్న నిజాయితీ పరులను ఈ ఎన్నికలలో ప్రోత్సహించాలనీ ఆచార్య కృపాలనీ నేడిక్కడ అన్నారు.

అలహాబాద్ పురపాలక సంఘానికి ఎన్నికైన పి. యస్. పి. సభ్యుల సమావేశంలో శ్రీ కృపాలనీ మాట్లాడుతూ స్థానిక సంస్థలలోనికి రాజకీయాలను ప్రవేశ పెడితే ఆ సంస్థగాని, ప్రజలు కాని బాగుపడడం కష్టమని అన్నారు.

జాతీయ సమైక్యత పై ప్రధాని చేసిన ప్రకటనను ప్రస్తావించి ఆయన తన పార్టీలో ముందుగా ఐక్యతను సాధించాలని కృపాలనీ అన్నారు.

పార్లమెంట్‌లోను, దేశంలోను చైనాను బలపరిచే బలీయమైన వర్గం ఉందనీ, చైనా దురాక్రమణ పట్ల ప్రభుత్వం ఏమీ చేయలేకపోతే ప్రజలే తగిన చర్యలు తీసుకొనగలరనీ ఆయన అన్నారు.

కమ్యూనిస్టులను పంచమాంగ దళంగా చిత్రిస్తూ వీరి విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొనాలని ఆయన అన్నారు. మన చరిత్రలో అనేక సార్లు దేశద్రోహులు దేశాన్ని మోసగించి బానిసత్వాన్ని తెచ్చిపెట్టారనీ, దేశ ద్రోహులను సమర్థించే వారు కూడా దేశ ద్రోహులేననీ ఆయన అన్నారు

మందుల చట్టం తెలంగాణాకు వర్తింపు

హైద్రాబాద్, డిసెంబర్ 7

ఆంధ్రప్రదేశ్‌లో అమలులో వున్న జనరల్ డ్రగ్సు ఆక్టు వచ్చే నెల ఆరంభం నుండి తెలంగాణాకు కూడా వర్తిస్తుంది.

ఈ చట్టంప్రకారం మామూలు తలకాయ నొప్పి మందులాంటి అనాసిన్, నోపెయిన్, ఆస్ప్రో లాంటివి కూడా డాక్టర్ చీటీ లేనిదే ఎవ్వరూ అమ్మడానికి వీలులేదు. మందుల అమ్మకానికి లైసెన్సులుండాలి. మందులలో కల్తీ నివారించడానికి యీ చట్టం ఉద్దేశించబడినది.

సైన్స్ ఎకాడమీ

అన్నామలైనగర్, డిసెంబర్ 7

ఇండియన్ సైన్స్ ఎకాడమీ 25 వ మహాసభ డిసెంబర్ 26,27,28 వ తేదీలలో ఇక్కడ అన్నామలై విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో జరుగుతుంది.

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు:

తెలుగును అధికారభాష చేయటంలో చిక్కులు

ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, డిసెంబర్ 7

రాష్ట్రంలో తెలుగును వెంటనే అధికార భాషగా చేయటానికి కొన్ని చిక్కులు ఉన్నాయని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చిన సందర్భంలో అన్నారు.

ఇంగ్లీషు ఇంకా అధికార భాషగానే చెలామణీ అవుతున్నదని ఆయన అన్నారు.

తెలుగును అధికార భాషచేసే విషయమై పరిశీలనకు నియమించిన ప్రత్యేక అధికారి నివేదిక ఇంకా సిద్ధంకాలేదని ఆయన తెలియ జేశారు.

సరియైన తెలుగు టైప్‌రైటర్లు లేకపోవటం ఒకచిక్కని అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి అన్నారు.

ప్రైవేట్‌గా కొందరు వ్యక్తులు రెండు రకాల తెలుగు టైప్‌రైటర్ కీబోర్డులను తయారు చేసారనీ, ప్రభుత్వం దేనికైనా అంగీకరించ వచ్చునని శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య సూచించారు.

యే తెలుగు టైప్‌రైటర్‌నైనా ఆమోదించే ముందు, ప్రభుత్వం నియమించిన తెలుగు లిపి సంస్కరణల సంఘం నివేదిక వచ్చే వరకు వేచి ఉండడం మంచిదని ముఖ్యమంత్రి అన్నారు.

సరియైన టైప్‌రైటర్ నిర్మించటానికి లిపి సంస్కరణ సంఘం నివేదిక చాలా సహాయకారి కాగలదని ఆయన అన్నారు

తెలుగు అధికార భాష అయ్యేవరకు అధికారికమైన ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఇంగ్లీషులోనే కొనసాగగలవని ఆయన అన్నారు.

వ్యక్తుల భవనాల సంఖ్యపై పరిమితి

నగరాలలో వ్యక్తులు కలిగి ఉండే భవనాల సంఖ్యపై పరిమితిని విధించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ప్రస్తుతం లేదని రెవిన్యూ మంత్రి శ్రీ రంగారెడ్డి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో నేడు వెల్లడించారు.

భవిష్యత్తులో యిటువంటి నిషేధాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందా అని ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ భవిష్యత్తులో ప్రభుత్వం ఏమి చేస్తుందో చెప్పడానికి తానేమీ జ్యోతిష్కుడ్ని కాదని ఆయన అన్నారు

నగరాలలో ఎక్కువ భవనాలను కలిగి ఉండి పెద్ద మొత్తాలను అద్దెల రూపంలో సంపాదించుకొనడానికి వ్యక్తులకు స్వేచ్ఛ ఇవ్వడం సోషలిస్టు సమాజ స్థాపనకు దారితీస్తుందాఅని మరియొక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ సోషలిస్టు సమాజస్థాపన విషయంలో ప్రభుత్వానికి స్థూలమైన కార్యక్రమం ఒకటి ఉందని శ్రీ రంగారెడ్డి అన్నారు.

ఆంధ్ర ప్రాంతానికి ఫిల్ము లైబ్రరీ

ఆంధ్ర ప్రాంతానికి ఒక ప్రాంతీయ ఫిల్ము లైబ్రరీ స్థాపనను ప్రభుత్వం మంజూరు చేసిందని విద్యా శాఖ మంత్రి శ్రీ పట్టాభి రామారావు వెల్లడించారు ఆంధ్రప్రదేశ్ ఏర్పడడానికి పూర్వమే విద్యాశాఖకు 600 ఫిల్ములు, 600 చిన్న ఫిల్ములు ఉండేవనీ, మాజీ హైద్రాబాద్ రాష్ట్రానికి ఇటువంటి కేంద్ర ఫిల్ము లైబ్రరీ లేదనీ ఆయన అన్నారు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత స్కూళ్ళ ఉపయోగానికి అవసరమైన ఫిల్ములను మాజీ ఆంధ్ర రాష్ట్రం విద్యాశాఖ డైరెక్టరేటు నుంచి ఎరువు తీసుకొనడం జరిగేదని ఆయన అన్నారు. ఈఫిల్ములను ఉపయోగించే విద్యా సంస్థల అవసరాలను ప్రభుత్వం తీర్చడం కష్టమని భావించినందువల్లనే ప్రస్తుతం ప్రత్యేక లైబ్రరీ స్థాపనకు నిర్ణయం జరిగిందని ఆయన అన్నారు.

చేనేత సహకార సంఘాలకు అప్పులు

ప్రాథమిక చేనేత సంఘాలవద్ద నిల్వ ఉండిపోయిన సరకును కొనే నిమిత్తం విజయవాడలోని ఆంధ్ర చేనేత సహకార సంఘానికి 10 లక్షల రూపాయలు, హైద్రాబాద్ కేంద్ర చేనేత సంఘానికి 7 1/2 లక్షలు ప్రభుత్వం అప్పుగా ఇచ్చిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ భగవంతరావు వెల్లడించారు.

గద్వాల, అలంపూరులకు తుంగభద్ర నీరు

మాజీ హైద్రాబాద్ ప్రభుత్వం సంకల్పించిన విధంగా అలంపూర్, గద్వాల తాలూకా భూములకు తుంగభద్ర నీటిని సరఫరా చెయ్యడానికి మైసూరు ప్రభుత్వం ఇప్పటివరకు అంగీకరించలేదని పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి శ్రీ జె.వి. నర్సింగరావు వెల్లడించారు. ఉభయ రాష్ట్రాల మంత్రుల సమావేశంలో మరో సమావేశం జరిపి ఒక అంగీకారానికి రావాలని అంగీకరించడం జరిగిందని ఆయన అన్నారు.

ఈ విషయంలో సభ్యులు అడిగిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ 141 మైలువద్ద మైసూర్-ఆంధ్ర సరిహద్దువద్ద ఈ కాలువ ఆగిపోవాలని మైసూర్ ప్రభుత్వం వాదిస్తున్నదని ఆయన అన్నారు. పూర్వ హైద్రాబాద్ ప్రభుత్వం పథకంలో ఈకాలువవల్ల గద్వాల, అలంపూర్ తాలూకాలలో 70 వేల ఎకరాలకు నీరు సరఫరా జరగాలని ఉద్దేశించ బడిందని ఆయన అన్నారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషిలో లోపం జరగ లేదనీ, పూర్వపు పథకాన్ని అమలు జరిగేటట్లు చెయ్యడానికే తాము కృషి చేస్తున్నామనీ ఆయన అన్నారు. తుంగభద్ర ఎడమ కాల్వ వల్ల తప్పితే ఈ తాలూకాకు నీటి సరఫరా అవకాశం మరేదీ లేదని ఆయన అన్నారు. ఈ విషయంలో మధ్యవర్తి ప్రమేయం అవసరం లేకనే ఒక అంగీకారం కుదర గలదని తాను ఆశిస్తున్నట్లు శ్రీనరసింగరావు అన్నారు.

శ్రీ జగన్నాథరాజు మృతి పట్ల అసెంబ్లీ సంతాపం

హైద్రాబాద్, డిసెంబర్ 7

విశాఖ పట్టణం జిల్లాలోని భీమునిపట్నం నియోజక వర్గం నుంచి ఎన్నికైన సభ్యుడు శ్రీ జి. జగన్నాథరాజు మృతి పట్ల రాష్ట్ర అసెంబ్లీ నేడు సంతాపం ప్రకటించినది.

శ్రీ రాజు సోషలిస్టు అభ్యర్థిగా ఎన్నికై, ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. ఆయన గత నవంబర్ నెలలో మరణించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం, శాసన సభను కొద్ది సేపు వాయిదా వేసారు.

ముఖ్యమంత్రి సంజీవరెడ్డి, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సుందరయ్య, శ్రీ గౌతు లచ్చన్న శ్రీ రాజుకు జోహార్లు అర్పిస్తూ ప్రసంగించారు.

వందేమాతరం చర్యల పట్ల నిరసన

సిటిజన్స్ కమిటీ ప్రముఖుల రాజీనామా

హైద్రాబాద్, డిసెంబర్ 7

రాజకీయాలతో సంబంధం లేకుండా శ్రీ వందేమాతరం రామచంద్రరావు అధ్యక్షతన మొదట్లో సిటిజన్స్ కమిటీ ఏర్పడింది. కాని ఇటీవల కమిటీ ఆశయాలకు భిన్నంగా శ్రీ రామచంద్రరావు సోషలిస్టు రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహిస్తున్నందున, ఆతని చర్యకు నిరసనగా సిటిజన్స్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ కిషన్‌లాల్, కార్యదర్శులు గోవింద్ సింగ్, హఫీజుద్దీన్, కోశాధికారి రంగనాథం చౌదరి తమ తమ సభ్యత్వాలకు రాజీనామా లిచ్చారు.

ముంద్రా సంస్థల యాజమాన్యం

ప్రభుత్వం తీసుకోవాలనే ఆలోచన లేదని మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

హరిదాస్ ముంద్రా వ్యాపార సంస్థలన్నింటినీ ప్రభుత్వ యాజమాన్యం క్రిందకు తీసుకోవాలనే సూచనను లోక్‌సభలో వాణిజ్య మంత్రి కనుంగో నేడు నిరాకరించారు. అనేక కేసులలో ఇరుక్కొని కూరుచున్న హరిదాస్ ముంద్రాకు సంబంధించిన పారిశ్రామిక సంస్థలను దేశ ప్రజల క్షేమం దృష్ట్యా ప్రభుత్వ యాజమాన్యం క్రిందకు తీసుకుంటారా అని శ్రీ దెనడ్జీ అడిగిన ముఖ్యమైన సంస్థలు యాజమాన్యము కోర్టు ఆదేశం ప్రకారం గాని, ప్రభుత్వ ఆదేశాను సారం గాని ప్రభుత్వం యాజమాన్యం క్రిందకు వస్తాయన్నారు.

ముంద్రా సంస్థలు జీవిత భీమా సంస్థ పెట్టుబడులన్నీ వాటాల రూపంలో వున్నాయని శ్రీ కనుంగో అన్నారు.

Edited by K. S. Subrahmanyam, published by Smt.Sita, Yudhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Roadi Hyderabad.

అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

(1 వ పేజీ తరువాయి)

నేడు అసంపూర్ణంగా చర్చను జరిపింది.

ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడానికి పూర్వం ఈనాం గ్రామాలుగా ఉన్న గ్రామాలకుకూడా చట్టంలోని 'ఈనాం గ్రామాల' నిర్వచనం వర్తింప చేయడానికి ఈ సవరణ ఉద్దేశించ బడింది. జమీందారీ గ్రామం అన్న పదాన్ని నిర్వచనానికి కూడా యిటువంటి సవరణ ప్రతిపాదింప బడింది.

అసలు చట్టంవల్ల తహసీల్దార్లు, రెవెన్యూ కోర్టులు తమనిర్ణయాలను రిజిష్టర్ పోస్టుద్వారా పంపాలన్న విషయానికి సంబంధించిన అంశానికి ప్రతిపాదించబడిన సవరణలో 'రిజిష్టర్ పోస్టు'అన్న పదం ఎత్తివేయబడింది.

భూమిని అక్రమించుకొని ఉన్న వ్యక్తి రైతాంగారీ పట్టా పొందడానికి అర్హుడని తహసీల్దారు కాని, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కాని భావించిన పక్షంలో, ఆ రైతుకు అటువంటి అర్హత లేదని రుజువయ్యేవరకు భూమి నుంచి వెళ్లగొట్టకుండా చెయ్యడానికి కూడా ఈ సవరణలో అవకాశం కల్పించబడింది.

ఈ బిల్లుపై శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య (స్వ) మాట్లాడుతూ, ఈనాం గ్రామం అన్న పదానికి అసందిగ్ధమైన నిర్వచనం ఉంటే బాగుంటుందని సూచించి, బిల్లును సమర్థించారు.

ఈ బిల్లు వల్ల ప్రస్తుతం ప్రయోజనం పొందుతున్న గ్రామాల కంటె, అదనపు గ్రామాలకు ప్రయోజనం కలగదని శ్రీ బి శంకరయ్య (క) అభిప్రాయపడ్డారు రెవెన్యూ కోర్టులు,తహసీల్దార్ల ఉత్తర ప్రత్యుత్తరాలలో అసలు చట్టంలోని రిజిష్టర్ పోస్టు అన్న మాటను ఎత్తి వెయ్యడాన్ని ఆయన వ్యతిరేకించారు.

తెలంగాణా మహా సభ

డిసెంబర్ 12, 13వ తేదీలలో తృతీయ వార్షిక సమావేశం

హైద్రాబాద్, డిసెంబర్ 7

తెలంగాణా మహా సభ తృతీయ వార్షిక సమావేశం రాజా ప్రతాప గిర్జికోటలో డిసెంబర్ 12, 13 వ తేదీలలో జరుగుతుంది. మాజీ డిప్యూటీ మేయర్ గులాం మహమ్మద్ ఖాన్ లోడీ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. మహా సభను గులాం పంజతాన్ ప్రారంభిస్తారు.

కృశ్చేవ్ నిరాయుధీకరణ పథకం

భారత ప్రభుత్వ వైఖరి

న్యూఢిల్లీ, డిసెంబర్ 7

స్థిర నిశ్చయంతోనూ,సుహృద్భావంతోనూ అన్ని పక్షాలూ కృషి చేస్తే రష్యా ప్రధాని కృశ్చేవ్ ప్రతిపాదించిన నిరాయుధీకరణ పథకం లక్ష్యాలను సాధించడం సుసాధ్యమేనని భారత ప్రభుత్వం విశ్వసిస్తున్నట్లు విదేశాంగ మంత్రి,పార్లమెంటరీ కార్యదర్శి సాదిత్ అలీఖాన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఈ విషయంలో శ్రీ డి. సి. శర్మ అడిగిన ప్రశ్నకు ప్రధాని తరఫున శ్రీ సాదిత్ అలీ సమాధానమిచ్చారు ఈ సూచన పట్ల భారతప్రభుత్వం హర్షాన్ని వెలిబుచ్చిందని కూడా ఆయన అన్నారు.

సుహృద్భావంతో రాష్ట్ర విభజన

శ్రీ యాగ్నిక్ అభ్యర్థన

అహమ్మదాబాద్, డిసెంబర్ 7

బొంబాయి విభజన సందర్భంలో అందరూ బాధ్యతతో ప్రవర్తించాలనీ, మహారాష్ట్రీ, గుజరాతీ ప్రజల మధ్య ఉద్రేకాలను రెచ్చగొట్టే ఎటువంటి ప్రసంగాలనూ చెయ్యరాదనీ మహాగుజరాత్ జనతా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఇందూలాల్ యాగ్నిక్ నేడిక్కడ అన్నారు. విభజన సంఘం చేసిన నిర్ణయాలతో అంతా సర్దుకోవాలనీ, మహారాష్ట్రులు, గుజరాతీలు సోదరులవలె విడిపోవాలనీ ఆయన అభ్యర్థించారు.

8 వ సంయుక్త వారం!

సాహితీ ఆర్ట్ వారి

బండ రాముడు

సెవెన్త్ హోలారం ప్రభాత్ నిజామాబాద్

తమ్మార ప్రేమం

రీగల్ రాహుత్ భారత్

గజాబాద్ హైదరాబాద్ మహబూబ్‌నగర్

— పూర్ణా రిలీజ్ —

17 వ సంయుక్త వారం!

శ్రీ వెంకట రమణా ఫిల్మ్స్ వారి

బాల నాగమ్మ

అంజలి, ఎన్. టి. రామారావు, రాజసులోచన, రంగారావు, రేలంగి

రీగల్ రమేష్ శ్రీకృష్ణా ప్రేమ్ భారత్

హైదరాబాద్ నిజామాబాద్ సూర్యాపేట నల్లగొండ కరీంనగర్

[Nima] — శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ —

6వ దిగ్విజయ సంయుక్త వారం!

సారథీ వారి

భాగ్యదేవత

సావిత్రి, రాజసులోచన, సూర్యకాంతం, జగ్గయ్య

దీపక్ ప్యారడైజ్

హైదరాబాద్ సికిందరాబాద్

ఆటల సమయాలు: 6-00, 9-30

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్

వరంగల్

[Trupix] — నవయుగ రిలీజ్ —

నేడే చూడండి! విఠల్ ప్రొడక్షన్స్ వారి

పెళ్లిమీదపెళ్లి

నిర్మాత దర్శకుడు బి.విఠలాచార్య

సంగీతం రాజన్-నాగేంద్ర. రచన. జి.కృష్ణమూర్తి

కృష్ణకుమారి, రమణమూర్తి, చలం, మీనాకుమారి, మిక్కిలినేని.

సాగర్ రాజేశ్వర్ మార్కండేయ

హైదరాబాద్ సికిందరాబాద్ వరంగల్

ఆటల సమయాలు : 6-00, 9-30

[Trupix] —ఈస్ట్ ఇండియా రిలీజ్—

గురువారం 10-12-59న గొప్ప విడుదల!

చంద్రసేన అచంచల ప్రేమ-ఆంజనేయుని అనమానశక్తి.

కొన్ని దృశ్యాలు గేవాకలర్‌లో

బసంత్ పిక్చర్స్

హనుమాన్ పాతాళ విజయం

నటీనటులు : గిరిజ, మహిపాల్, పాల్ శర్మ, బి.యమ్. వ్యాస్.

దర్శకత్వం బాబూభాయ్ మిస్త్రీ — మాటలు, పాటలు శ్రీ శ్రీ — సంగీతం విజయ్‌భాస్కర్

ప్రభాత్ హైద్రాబాద్ (Nima) — అలంకార్ సికింద్రాబాద్ — లక్ష్మి వరంగల్

---- చిత్రా డిస్ట్రిబ్యూ